ప్రజాశక్తి

గురువారం 25 జులై 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

పూరిమెట్లలో

ప్రభుత్వ భూమిని దళితులకు ఇవ్వాలి

కలెక్టర్‌కు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు లేఖ

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివారావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ముండ్లమూడు మండలం పూరిమెట్ల గ్రామంలో దురాక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూమిని ఆగ్రామంలోని అర్హులైన దళితులు సాగుచేసుకునేందుకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు కోరారు. ఇటీవల ప్రకాశం జిల్లాలో పలు కార్యక్రమాలల్లో పాల్గొనేందుకు వచ్చిన శ్రీనివాసరావును పూరిమెట్ల గ్రామానికి చెందిన దళితులు కలిశారు. గ్రామంలో జరుగుతున్న భూ దురాక్రమణ గురించి శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై స్పందించిన శ్రీనివాసరావు ఆగ్రామంలో నెలకొన్న పరిస్థితులను వివరిస్తూ జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. ఆలేఖనుఈ మెయిల్ ద్వారా బుధవారం కలెక్టర్‌కు పంపారు. పూరిమెట్ల గ్రామంలో మాదిగ కులస్తులైన వై. యిర్సింహ, వై.శ్రీను, చింతలపూడి ఏలియా, గోబిపాత యేసోబు నివసిస్తున్నారని, వారి భూమిని ఆనుకొని సర్వే నెంబర్ 275లో 12 ఎకరాల 5సెంట్లు ప్రభుత్వ భూమి ఉందని శ్రీనివాసరావు ఆలేఖలో తెలిపారు. ఈ ప్రభుత్వ భూమిని విజయవాడకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించేందుకు ప్రయత్ని స్తున్నారని పేర్కొన్నారు. అడ్డుకున్నవారిని బెదిరి స్తున్నారని తెలిపారు. ప్రభుత్వ భూమిని అధికారులు స్వాధీనం చేసుకొని ఆగ్రామంలోని అర్హులైన దళితులు సాగు చేసేకునేందుకు ఇవ్వాలని శ్రీనివాసరావు మెయిల్‌లో పంపిన లేఖ ద్వారా కలెక్టర్‌ను కోరినట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

వెనుకబాటుకు ఆమోదముద్ర

- సమగ్ర ప్రణాళికలతోనే జిల్లా అభివృద్ధి
- కనిగిరి నిమ్జ్, దొనకొండలో పరిశ్రమలతో ఉపాధి
- అన్ని రంగాల్లో ఏం చేయాలనే దానిపై విస్తృత చర్చ కూడా కీలకం

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

చాలా కాలంగా వామపక్ష పార్టీలు, ప్రజానీకం,ప్రజా సంఘాలు చేస్తున్న ఆందోళనలతో ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం జిల్లాను వెనకబడిన జాబితాల్లో చేరింది.ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు ఇస్తామని కేంద్ర ఆర్థికమంత్రి బడ్జెట్‌లో పేర్కొన్నారు. పదేళ్ల క్రితమే సిపిఎం జిల్లాను వెనకబడిన జాబితాలో చేర్చాలని కోరింది. జడ్‌పి సమావేశంలో తీర్మానం చేయించారు. అన్ని పార్టీలు మద్దతుగా నిలిచాయి. అసెంబ్లీలోనూ గతంలో తీర్మానం చేసి పంపారు. ఇపుడు కూటమిపై ఆధారపడి కేంద్రంలో బిజెపి పాలనసాగించాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో కేంద్రం ఆలోచన కూడా అనివార్యంగా రాష్ట్రం వైపు ఉంది. అందుకే అనివార్యంగానైనా కొన్ని ప్రకటించారు. జిల్లాను వెనుకబడిన జాబితాలో చేర్చారు. అంత వరకూ బాగానే ఉంది. కేంద్రం నుంచి నిధులు ఎలా తెచ్చుకోవాలి?వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలన్న దానిపై ఇపుడు పాలకపక్ష నేతలు,అధికారులు దృష్టిసారించాలి. వెనుకబడిన జిల్లాగా గుర్తించగానే అన్నీ జరిగిపోవని గమనించాలి. సమగ్రాభివృద్ధికి, వెనుకబాటును అధిగ మించేందుకు కొన్ని నిర్ధిష్టమైన కార్యక్రమాలు ఉండాలి. అందుకు ప్రణాళికలు రూపకల్పన జరగాలి. ముందుగా అన్ని రాజకీయ పార్టీలతోనూ విస్తృతస్థాయి చర్చ నిర్వహించాలి. ఉపాధి కోసం ఏంచేయాలి? వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగంలో ఏం చేయాలి? సహజవనరుల ఆధారంగా అభివృద్ధికి అవకాశాలు ఏమిటనే కోణంలో చర్చసాగాలి. గతంలోనూ అనేక సార్లు జిల్లా అభివృద్ధిపై చర్చా కార్యక్రమాలు జరిగాయి. సమగ్ర ప్రణాళికలు రంగాల వారీగానూ కొన్ని ప్రతిపాదనలూ జరిగాయి. వాటిపై మరోసారి చర్చ నిర్వహించాలి. వెనుకబాటును అధిగమించేందుకు సాధా సీదా కార్యక్రమాలు చేపడితే ప్రయోజనం ఉండదు. కాంట్రాక్టర్లకు, అధికారపార్టీ నేతలకు మేలు చేసే కార్యక్రమాలు పథకాలను ముందుకు తెస్తే ఉపయోగం ఉండదు. పాతికేళ్లక్రితం డిపిఎపి పథకం ద్వారా వాటర్‌షెడ్ కార్యక్రమం నడిచింది. కొండలకు గాట్లు పెట్టారు.వాగులు వంకల్లో నిర్మాణాలు చేపట్టారు. అవన్నీ అప్పట్లో నేతలకు మేయడానికి పనికొచ్చాయి. నీటి మట్టం పెరుగుదల ఒట్టిమాటగానే మిగిలింది. కరువు, తాగునీరు, సాగునీరు, ఉపాధి రంగాలపై దృష్టిసారించాలి. దొనకొండ, కనిగిరిలో పరిశ్రమల స్థాపనతో ఎక్కువ మందికి ఉపాధి లభించే వీలుంది.గ్రానైట్ పరిశ్రమకూ ప్రోత్సాహకాలు కల్పిస్తే ముడిరాయి ఎగుమతికన్నా ఇక్కడే పాలిషింగ్ చేసి మార్కెట్ చేస్తే ఎక్కువ ఆదాయం వస్తుంది. ఉపాధి కూడా పెరుగుతుంది. సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పండ్ల రసాల ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయవచ్చు. సుబాబుల్ జామాయిల్ పంట ఉన్నందున పేపరు, ప్లైవుడ్ పరిశ్రమలకు ▶ 2లో

చేనేత పార్క్ నిర్మాణమెప్పుడో..?

- నిధులు మంజూరైనా 20 ఏళ్లుగా ముందుకు సాగని పనులు
- నేతన్నల ఎదురు చూపు
- పట్టించుకోని అధికారులు
- ఎన్నికల హామీలకే పరిమితం

శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

చీరాల ప్రాంతంలో చేనేతలు మగ్గాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. వారికి అభివృద్ధి కోసం ఇక్కడ చేనేత పార్క్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇందుకోసం ప్రజా ప్రతి నిధులు చొరవ చూపాల్సి ఉంది. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా చీరాలలో నిర్వహించిన సభలో టిడిపి అధినేత చంద్రబాబు చేనేతల కోసం టెక్స్‌టైల్ పార్కు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

జిల్లాలోని చీరాల, రేపల్లే, బట్టిప్రోలు, మార్టూరు ప్రాంతాల్లో చేనేతలు ఉన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనూ వీరు అధికంగా ఉన్నారు. చీరాల కేంద్రంగా చేనేతలు పూర్వకాలం నుంచి నేత మగ్గాన్నే నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. మరమగ్గాల తాకిడి పెరిగినప్పటికీ దశాబ్దాల కాలంగా చేనేతలు సాంప్రదాయ వృత్తిగా ఉన్న నేతమగ్గాన్ని విడిచి పెట్టలేదు.

చీరాల ఎమ్మెల్యేగా, రాష్ట ఆర్థికమంత్రిగా కొణిజేటి రోశయ్య ఉన్న కాలంలో 2005లో కేంద్రప్రభుత్వం చీరాలలో రూ.7.69 కోట్ల అంచనాలతో టెక్స్‌టైల్ పార్క్‌ను మంజూరు చేసింది. టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణానికి 2005 ఆగస్టు 28న శంకుస్థాపన చేశారు.ఈ పార్క్ నిర్మాణం కోసం వేటపాలెం మండలం నాయునిపల్లి వద్ద 50 ఎకరాల భూమిని సేకరించారు. చీరాల ప్రాంతంలో చేనేతలు ఎక్కువగా ఉండటంతో టెక్స్‌టైల్ పార్క్ వల్ల నేతన్నలకు ఉపయోగం ఉండదని స్థానిక చేనేత నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో చేనేత పార్క్‌గా మార్పు చేశారు. పార్కు కోసం సేకరించిన భూమిలో 23.50 ఎకరాలు నేతన్నలకు గృహనిర్మాణం కోసం కేటాయించారు. చేనేతపార్క్ కోసం కేంద్రప్రభుత్వం మొదటగా రూ.1.73 కోట్ల నిధులు విడుదల చేసింది. ఈనిధులతో పార్క్ నిర్మాణ స్థలం చుట్టూ ప్రహరీ, ప్రాథమిక నిర్మాణాలు చేపట్టాల్సిఉంది. అయితే అప్పటి ప్రకాశం జిల్లా చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ రూ.7 లక్షలు మాత్రమే పార్క్ కోసం ఖర్చు చేశారు. మిగతా నగదును అక్రమ మార్గాల్లో బ్యాంకు నుంచి డ్రా చేసుకున్నారు. అప్పటికే చేనేతపార్క్ యూనిట్ల ఏర్పాటు కోసం మాక్స్ సొసైటీగా ఏర్పడిన ఔత్సాహిక నేతన్నలు, మాస్టర్‌వీవర్స్ రూ.10 వేలు చొప్పున చెల్లించారు. సుమారు రూ 1.93 కోట్ల ▶ 2లో

జిల్లా అభివృద్ధికి

రూ.20 వేల కోట్లు కేటాయించాలి

సిపిఎం ప్రకాశం జిల్లా కమిటీ డిమాండ్

సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్

ప్రజాశక్తి- ఒంగోలు సబర్బన్

ప్రకాశం జిల్లా అభివృద్ధికి రూ.20 వేల కోట్ల నిధులు కేటాయించాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈమేరకు ఆపార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మంగళవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించాలని, అభివృద్ధికి నిధులు కేటాయించాలని గతంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆ పోరాటంలో 53 మంది సిపిఎం నాయకులు, కార్యకర్తలు జైలుకు వెళ్లినట్లు తెలిపారు. జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించాలని జిల్లా పరిషత్‌ను ముట్టడించినట్లు ఆయన గుర్తుచేశారు. ఆనాటి పాలకులు వెనుకబడిన జిల్లాగా గుర్తించాలని జడ్‌పి సమావేశంలో తీర్మాణం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర తోపాటు ప్రకాశం జిల్లాను అభివృద్ధి చేస్తామని బడ్జెట్‌లో చేసిన ప్రకటన ప్రకటనలకే పరిమితం కాకుండా ఆచరణలో నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో వలసలు నివారణ కోసం, ఉపాధి కల్పన కోసం వెంటనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దొనకొండ పారిశ్రామిక కారిడార్, కనిగిరి నిమ్జ్, దొనకొండ విమానాశ్రయం ఇలా జిల్లాలో అనేక పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వెలిగొండ ప్రాజెక్టు, పాలేటిపల్లి, సంఘమేశ్వర రిజర్వాయర్‌ను పూర్తి చేయాలన్నారు. ఇవన్ని పూర్తి చేయాలంటే జిల్లాకు కనీసం రూ.20వేల కోట్ల నిధులు అవసరమవు తాయని తెలిపారు. ఆ నిధులను కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాకు బదులుగా బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజి ఇస్తామని ఆనాడు కేంద్రం హామీ ఇచ్చినట్లు ▶ 2లో

వెనుకబాటుకు ఆమోదముద్ర

(మొదటిపేజీ తరువాయి)

అవకాశాలు పరిశీలించాలి. తీరప్రాంతం విస్తారంగా ఉంది. రొయ్యల సాగు బాగా ఉంది. ఈరంగంలో పరిశ్రమలు,ప్రాసెసింగ్ యూనిట్లు పెడితే ఉపాధి పెరుగుతుంది. హేచరీస్ రంగాన్ని ఆధునికీకరణతో విస్తరించవచ్చు. తీర ప్రాంతంలో ఓడరేవులో మరో పోర్టు ప్రతిపాదన అప్పట్లో వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం రామాయపట్నం పోర్టు చేపట్టినందున ఓడరేవును వదిలేశారు. ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే ఓడరేవులో పోర్టును ఏర్పాటు చేస్తామని గతంలో కేంద్రం ప్రకటించింది. చిన్నచిన్న పోర్టులకు అవకాశాలను పరిశీలించాలి. పోర్టుల ద్వారా ఎగుమతులకు అవకాశాలు ఉన్నాయి. పొగాకు, పత్తి, మిర్చి శనగ ఇలా అనేక రకాల వాణిజ్య పంటలు బాగా పండుతాయి. ఈ రంగాల్లో ఏం చేయాలనే దానిపై సమగ్ర ప్రణాళికలు రూపకల్పన జరగాల్సి ఉంది. పాడి పరిశ్రమ కూడా గందరగోళంగా ఉంది. జిల్లా డెయిరీని మూతపెట్టారు. ఎక్కడో గుజరాత్ అమూల్‌కు వీటిని అప్పగించారు. పాలకేంద్రాలను కూడా నిర్వహించుకోలేమా?అన్నదే ప్రశ్న. ఇందు కోసం ప్రజా ప్రతినిధులు, అన్ని రాజకీయపార్టీలతోపాటు ప్రజాసంఘాలు, మేధావులు, వివిధ రంగాల నిపుణులతో చర్చలు జరపాలి. అపుడే సమగ్రప్రణాళికలు సాధ్యమవుతాయి.ఏకపక్షంగా ఏదో లబ్దిఆశించి కార్యక్రమాలు చేపడితే వెనకబాటు అలాగే ఉంటుందని గుర్తించాలి. ఇక ఎన్నికల్లో ప్రకటించిన హామీలు అమలు చేస్తే కొంత ఊరట కలుగుతుంది. జిల్లాకు రూ.10వేల కోట్లు కేటాయిస్తే అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టవచ్చనే చర్చ ఉంది. తాజాగా బడ్జెట్ల సమయం కావడంతో సిపిఎం జిల్లా ప్లీనరీ కూడా ఇదే డిమాండ్‌ను పాలక వర్గాల ముందుంచింది. ఏదేమైనా జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికల రూపకల్పన అనేది ఇపుడు కీలక ఎజండాగా ప్రభుత్వం భావించాలి.

చేనేత పార్క్ నిర్మాణమెప్పుడో..?

(మొదటిపేజీ తరువాయి)

చేనేతపార్క్ నిధులు అప్పట్లో గల్లంతయ్యాయి. ఈ ఘటనపై రాష్ట్రప్రభుత్వం విచారణ జరిపించింది. అప్పటి జిల్లా చేనేత జౌళిశాఖ అధికారి సత్యనారాయణ నిధులు దుర్వినియోగం చేసినట్లు తేల్చారు. ఆయన నిధులు రికవరీ చేయక పోవడంతో సర్వీసు నుంచి ఆయన్ని తొలగించారు. దీంతో చేనేతపార్క్ పనులు నిలచిపోయాయి. 2019లో అధికారంలో కొచ్చిన వైసిపి ప్రభుత్వ హయాంలో చేనేత పార్క్‌కోసం కేటాయించిన భూమిని వైఎస్‌ఆర్ పక్కా గృహాల ఇళ్ళస్థలాల కోసం కేటాయించారు. 1170 పట్టాలు కూడా సిద్ధం చేశారు. చేనేతపార్క్ కోసం కేటాయించిన భూమిని ఇతర అవసరాల కేటాయించడం సరికాదంటూ చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, ఇతర చేనేతలు కోర్టుకెళ్లారు. పార్క్‌కు అనుకూలంగా ఉత్తర్వులు తెచ్చారు.ప్రస్తుతం పార్కుకు కేటాయించిన భూమిలో 3 ఎకరాలు అన్యాక్రాతం అయ్యింది. 23.50 ఎకరాలు భూమి అందుబాటులో ఉంది. 2000 సంవత్సరం నుంచి చీరాల చేనేతపార్క్ కోసం సుధీర్ఘంగా జరిగిన పోరాటం గురించి ఇప్పటి తరం నేతలకు అంతగా అవగాహన లేకపోవడంతో చీరాలలో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేయాలన్న అంశాన్ని ముందుకు తెస్తున్నారు. 2005 లోనే చేనేత పార్క్ ఏర్పాటు కోసం నిధులు కూడా మంజూరయ్యాయి. ఈ విషయంపై నూతన ప్రజాప్రతి నిధులు దృష్టి సారించాల్సిఉంది. చేనేతల అవసరాల మేరకు ప్రస్తుత తరుణంలో ఎలాంటి పార్క్ నిర్మాణం జరిగితే నేతన్నలకు ఉపయోగకరం అనే విషయం గురించి నేతన్నలు, చేనేత నాయకులతో చర్చించి సమగ్ర ప్రణాళికను రూపొందించి రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాల్సి ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు చీరాలలో పార్క్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో పార్క్ సాధన కోసం కృషి చేయాల్సిఉంది.

'అయ్యంకి'కి ఘన నివాళి

ప్రజాశక్తి-దర్శి

స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమ నేత గ్రంథాలయ పితామహులుగా కీర్తి ప్రతిష్టలు అందుకున్న అయ్యంకి వెంకటరమణయ్య 134వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు విజయకుమారి, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖరరెడ్డి

పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-పొదిలి

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ పోస్టల్ శాఖ ద్వారా ప్రజలకు అమలు చేస్తున్న పొదుపు, సంక్షేమ, బీమా పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పెద్ద ఫోస్టాఫీసులో డాక్ చౌపోల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నగర పంచాయతీ కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, పొదుపు కోసం దశాబ్దాలుగా ప్రజాసేవలో ఉన్న పోస్టల్ శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో పాటు డిజిటల్ ఖాతాలను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు, కంభం పోస్టల్ ఇన్‌స్పెక్టర్లు టి శ్రీనివాసులు, ఎస్‌కె మహమ్మద్ ఆలీ, స్థానిక కార్యాలయ సిబ్బంది, గ్రామీణ ఉద్యోగులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధి బిల్లులు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి-సిఎస్‌పురం

మండలంలోని అరివేముల గ్రామంలో పెండింగ్‌లో ఉన్న ఉపాధి బిల్లులను వెంటనే చెల్లించాలని రైతు సంఘం నాయకులు ఎం రత్నారెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నో రోజులుగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ కూలీలకు వేతనాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. అలాగే పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఉపాధి పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని గ్రామంలోని సచివాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సారెడ్డి, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ఆటో డ్రైవర్లు బాధ్యతగా ఉండాలి: సిఐ

ప్రజాశక్తి-పొదిలి: ఆటో డ్రైవర్లు వాహన చోదకులుగా బాధ్యతగా పని చేయాలని పొదిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు అన్నారు. బుధవారం పొదిలి పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇతర వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా ఆటోలు నడపాలని డ్రైవర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జి కోటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-దర్శి: రైతులు యాజమాన్య పద్ధతులు అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ బి రమేష్ అన్నారు. బుధవారం స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో షెడ్యూల్ కులాలు రైతులకు మిరప పంటలో యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు వివరించారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని రైతుల సూచించారు. మిరప పంటలో సస్యరక్షణకు ఎక్కువ మోతాదులతో మందులు పిచికారీ చేయవద్దని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివ, షెడ్యూల్ కులాల రైతులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి..

రూ.20 వేల కోట్లు కేటాయించాలి

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. ఆమేరకు రాష్ట్రానికి నిధులు కేటాయించలేదన్నారు. రాష్ట్రం అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని చెప్పారు. ప్రత్యేక హోదా అనేది రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అని తెలిపారు. దానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడాలని సూచించారు. రాజధాని అభివృద్ధికి రూ.15వేల కోట్లు ఇస్తామని, పోలవరం ప్రాజెక్టు ను పూర్తి చేస్తామని బడ్జెట్‌లో కేంద్రం చెప్పిన మాటను నిల బెట్టుకోవాలన్నారు. అంతే కాకుండా కేంద్రం బడ్జెట్‌లో చెప్పిన అంశాలను కేవలం కాగితాలకే పరిమితం చేసి వంచనకు గురిచేస్తే సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలను సమీక రించి ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

CHANGE OF NAME

I, KARASALA PRIYANKA
W/o.ARIGA BALA ANJANEEYA SURYA PRAKASH
Residing at D.No.2-1-107, Arigavari Street, Near Ramalayam, Gaddalagunta palem,ongole,Prakasam District, A.P., Have changed my minor son's name from ARIGA DRUVA CHAND(Old Name) to ARIGA DHRUVA CHAND(New Name) Here after my son name is known as ARIGA DHRUVA CHAND as Per affidavit dated 16/07/2024 before Public Notary,Ongole. For all further Purpose.

NOTICE

IN THE COURT OF THE PRL. DIST. JUDGE: GUNTUR
T.O.P.No: 1463 / 2022

Between:
Smt.Pachava Subba Rathnam and Others. ....Petitioners
And
M/s.Santhi Housing Plots Owners Welfare Association, Rep.by its Secretary Smt. R. Suhasini & Others. .... Respondent's
To,
R-14: Vutukuri Kishore,S/o.Late Seetha Ramaiah, R/o. Rapur Road, Near Kanyaka Parameswari Temple, Vetapalem, Chirala(Md), Prakasam Dist., Presently Bapatla Dist.,

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్‌కి నోటీసు నిమిత్తం పేపరు పబ్లికేషన్‌ద్వారా తెలియజేయమని కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన రెస్పాండెంట్ **ది.14-08-2024**న **ఉ.గం.10-30ని.**లకు పైకోర్టువారి ఎదుట హాజరై తమకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీపరోక్షమున తీర్మానించబడును.

గాదంశెట్టి రామకృష్ణ
పిటీషనర్స్ తరపు న్యాయవాది, మంగళగిరి, గుంటూరు. సెల్: 9848504078

రిజిష్టర్ డాక్యుమెంట్లు పోయినవి

మార్కాపురం పట్టణంలోని శ్రీరాఘవేంద్ర స్వామి గుడి ప్రాంతంలో యక్కలి సుబ్బలక్ష్మమ్మ, భర్త: నాగయ్య గారి స్థలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పోయినవి. డాక్యుమెంటు నెం: 517/2001. మార్కాపురంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంసమీపంలో జిరాక్స్ నిమిత్తం తీసుకురాగా పోయినవి. వెతికినా కనిపించలేదు. ఎవరికైనా దొరికిన యెడల తమకు అందజేయగలరు.

యక్కలి వెంకట సుబ్బారావు
సెల్: 9440786841.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) COURT BAPATLA.
O.S. No.346/2019

Between:
Ainampudi Lakshmi Padmavathi ....Plaintiff
And
Doppalapudi SambasivaRao...Defendant

దావా సమను

పై నెంబరు దావాలో ప్రతివాది పై వాది ప్రోమిసరీ నోటు దావా దాఖలు చేయగా, శ్రీకోర్టు వారు దావా సమను జారీచేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నంతలో దావాసమను ప్రతివాది తీసుకొనక కావాలని కాలయాపన చేయుచున్నాడు. కనుక శ్రీ కోర్టు వారు పేపరు పబ్లికేషన్ ద్వారా దావాసమను ప్రతివాదికి జారీచేయమని ఉత్తర్వ్యులు మంజూరు చేసియున్నారు.కావున పైనెంబరు దావా లో ప్రతివాది అయిన Doppalapudi Sambasiva Rao, S/o Amma Rao, R/o. Sangupalem koduru Village, Pittalavani Palem Mandal, Bapatla District. అనువారు పై కోర్టు వారి ఎదుట ది.23-08-2024 న ఉదయం 10:30 ని.,లకు ప్రత్యక్ష ముగా గానీ వకీలు ద్వారాగానీ హాజరైమీయొక్క అభ్యంతరములు తెలుపుకోవలెను, లేనియెడల మీ పరోక్షములో సదరు దావా ను శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు. అని ఇందుమూలముగా తెలియ చేయడమైనది.

వాయిదా తేది: 23-08-2024.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

ఇట్లు,
G.S.N.Mohini,
Advocate, Bapatla-522101.
Cell No.9908637432.

ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS NO : 642/2015

Between
నల్లపునేని వెంకటేశ్వర్లు వగైరాలు ...వాదులు
మరియు
నల్లపనేని సింగమ్మ వగైరాలు ... ప్రతివాదులు
To
కోమటి రాజేశ్వరి, భర్త వెంకట రమణయ్య,
R/O MIG 1-255, హౌసింగ్ బోర్డ్ కాలనీ,
నియర్ STD బూత్, ఒంగోలు టౌన్.

పై నెంబర్ దావా లో రెండో ప్రతి వాది అయిన కోమటి రాజేశ్వరి గారి లాయర్ గారు చనిపోయి నందున PW1 సాక్ష్యము నకలు మీకు ఎన్ని పర్యాయములు పంపిననూ ముట్టనందున మీ నోటీసు నిమిత్తము వాయిదా తేదీ 30-07-2024 అయి ఉన్నది తేదీ : 30-07-2024 న ఉదయం 10.30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట హాజరుపడి మీ వాదనలు తెలియపరచుకోనవలెయను లెని యెడల మీ పరోక్షమునపై Exparty ఉత్తర్వులు ఇవ్వబడు నని తెలియజెయడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
ఎం.గంగాధర రావు
కె.శివప్రసాదరావు
అడ్వకేట్స్, ఒంగోలు
సెల్ : 9866729690

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఏ :271/2021
ఓ.ఎస్.నెం:80/2021

సూరె కోటమ్మ ...వాది
వర్సెస్
ఇనుకొల్లు సుబ్బారెడ్డి వగైరా ....ప్రతివాదులు
To,
D3& R3) మోదుగుల సునీల్ కుమార్,
తండ్రి కృష్ణమూర్తి, మర్రిపూడి గ్రామం
& మండలం, ప్రకాశం జిల్లా.

నోటీసు

వాది, దావా షెడ్యూల్ భూమి గురించి పర్మినెంట్ ఇంజెక్షన్ కోరి దావా దాఖలు చేసి ఉన్నది. మరియు యాడ్ ఇంటర్మి ఇంజక్షన్ నిమిత్తం ఐ.ఏ.నెంబర్: 271/2021 పిటిషన్ దాఖలు చేసి ఉన్నది. సదరు పై రెండు వ్యాజ్యముల లో మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని మార్లు నోటీసులు పంపించినను మీకు చేరి ఉండలేదు. శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం పై దావాను తేదీ:08-08-2024 నకు వాయిదా వేసి ఉన్నారు. సదరు పై రెండు వ్యాజ్యములలో మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న ఎడల మీరు తేదీ:08-08-2024న ఉదయం గం.10:30 నిమిషములకు మీరు స్వయంగా గాని, లాయర్ గారి ద్వారా గాని శ్రీ కోర్టువారి ముందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల శ్రీ కోర్టు వారు పై దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

పొదిలి
తేది : 24-07-2024
వాయిదా తేది : 08-08 -2024

ఇట్లు
ఉడుముల లక్ష్మిరెడ్డి, బి.ఏ.బీఎల్,
వాది తరపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్:9440202059.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.ఎ.నెం.249/2022
ఇన్
ఇ.పి.నెం.4/2018
ఇన్
ఓ.ఎస్.నెం.122/2017

బిట్వీన్
వీరిశెట్టి క్రిష్ణ ... క్లెయిమ్ పిటీషనర్
వర్సెస్
అచుత రామసుబ్బారావు మరియు ఇద్దరు ఇతరులు
.... రెస్పాండెంట్స్

టు,
ఆర్-2) పోలిశెట్టి మంజుల,
భర్త: పొత్తూరి రత్నంబాబు,
తండ్రి: పోలిశెట్టి సుబ్బరత్నం
హిందూ, వయసు: 44 సంll, గృహిణి
నివాసం: డోర్ నెం: 7-1-33,
హరే రామ బజారు, సాయిబాబా గుడి ఎదురు లైన్
ఆర్-3)పోలిశెట్టి మాధురి,
భర్త: శిఖాకొల్లి శ్రీనివాస్,
తండ్రి: పోలిశెట్టి సుబ్బరత్నం
హిందూ, వయసు: 38 సంll, గృహిణి,
నివాసం: డోర్ నెం: 7-1-33,
హరే రామ బజారు, సాయిబాబా గుడి ఎదురు లైన్
ఒంగోలు సిటీ మరియు మండలం,
ప్రకాశం జిల్లా ......జె.డి.ఆర్ 2 మరియు 3.

పై ఇ.పి.నందు క్లెయిమ్ పిటీషనర్ పిటిషన్ దాఖలు చేయగా ఇందు విషయమై ఆర్-2, ఆర్-3/జె.డి.ఆర్స్-1 మరియు 2 నోటీసు కొరకు మరియు ఎటువంటి ఆక్షేపణలున్న యెడల తేదీ 31-07-2024న ఉదయం 10 గంటలకు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు నందు హాజరై తెలుపుకొనవలెను. లేని యెడల సదరు విషయమై ప్రతివాదికి పరోక్షముగా తీర్మాణం చేయుదురని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

యరగొర్ల విజయవర్ధన్,
అడ్వకేట్, మార్కాపురం.

వివరాలు సేకరిస్తున్న ఎస్ఐ ప్రేమ్ కుమార్

బెంబేలెత్తిస్తున్న శునకాలు

- తర్లుపాడులో కుక్కల స్వైరవిహారం
- ప్రజలను వెంబడించి దాడి చేస్తున్న వైనం
- భయాందోళనలో ప్రజలు, వాహనదారులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

ప్రజాశక్తి-తర్లుపాడు

మండల కేంద్రమైన తర్లుపాడులో గ్రామసింహాలు బెంబేలెత్తిస్తున్నాయి. గ్రామంలో ఎక్కడ చూసినా కుక్కలు స్వైరవిహారం చేస్తూ రోడ్డుపై నడిచే వారిని, వాహనాలను వెంబడించి దాడి చేస్తూ గాయపరుస్తున్నాయి. బస్టాండ్ సెంటర్, నాయుడు పల్లె కాలనీ, రైల్వే స్టేషన్, బీసీ కాలనీకి వెళ్లే దారిలో, మెయిన్ రోడ్‌లో ఇలా గ్రామంలో ఏ వీధి చూసినా, కాలనీ చూసినా వీధి కుక్కల సమస్య తీవ్రంగా ఉంది. దీంతో కుక్కలు కాటుకు గురవుతున్న బాధితుల సంఖ్య క్రమేపీ పెరుగుతోంది. తాజాగా చెన్నారెడ్డి పల్లి గ్రామానికి చెందిన లక్ష్మీదేవి అనే మహిళతో పాటు మరో ముగ్గురి పై కుక్కలు దాడి చేసి గాయపరిచాయి.

కుక్కల స్వైర విహారంతో ఇంటి నుంచి అడుగు బయట పెట్టాలంటే జనం జంకుతున్నారు. పలు వీధుల్లో వీధి దీపాలు కూడా సరిగా లేకపోవడంతో కుక్కలు గుంపులు గుంపులుగా రోడ్లపైనే తిరుగుతున్నాయి. పనులు నిమిత్తం బయటికి, ఇతర గ్రామాలకు వెళ్లే వారిపై కుక్కలు దాడికి పాల్పడుతుండడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. వాహనదారుల

తర్లుపాడు బస్టాండ్ కూడలిలో సంచరిస్తున్న శునకాలు

వెంబడి పడుతుండటంతో వాటి నుంచి తప్పించుకునే క్రమంలో వాహనదారులు వేగం పెంచి, జారి పడి గాయాల పాలవుతున్నారు.

గ్రామ సింహాలు మూగజీవాలపైన కూడా అధికంగా దాడులు చేస్తున్నాయి. మండల వ్యాప్తంగా కుక్కల దాడిలో ఫిబ్రవరి నుంచి జూన్ వరకు, పలువురు రైతులకు చెందిన ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు మృత్యువాత పడిన సంఘటనలు కూడా ఉన్నాయి. పశువులు మృతి చెందడంతో వాటిపైనే ఆధారపడిన రైతులు అధికంగా నష్టపోతున్నారు. అప్పులపాలై లబోదిబోమంటున్నారు.

కుక్కల సంఖ్య పెరగకుండా పంచాయతీల్లో జంతు సంతాన నిరోధక కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అధికారులు, ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. శునకాల నియంత్రణకు, జంతు సంతాన నియంత్రణ ప్రాజెక్టు కింద 50 శాతం నిధులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందజేస్తున్నాయి. మరో 50 శాతం నిధులను పంచాయతీల నుంచి సమకూర్చుకొని వీధి కుక్కలకు టీకాలు వేయాల్సి ఉండగా, అధికారులు పట్టించుకోకపోవడంతో వాటి సంతానం వృద్ధి చెంది కుక్కల బెడద తీవ్రమవుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి శునకాలను నిర్మూలించేవారు. కుక్కలు ఎక్కువగా సంచరించే ప్రాంతంలో ప్రత్యేకంగా బండ్లు ఏర్పాటు చేసి వాటిని పట్టి బండ్లలో వేసి సంరక్షణ కేంద్రాలకు, అటవీ ప్రాంతాలకు తరలించేవారు. గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వంలో కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి గ్రామ సింహాల బారి నుండి కాపాడవలసిందిగా ప్రజలు కోరుతున్నారు. గ్రామ సింహాల దాడిలో గాయపడిన బాధితులు, నాటు మందులు వాడుతూ వ్యాక్సిన్లు వేయించుకోవడం లేదు. శునకాలు దాడిలో గాయపడిన వారు ఎవరైనా ఉంటే తర్లుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని డాక్టర్ హరీష్ కోరారు. ప్రైవేటు వైద్యశాలలో వ్యాక్సిన్లు వేయించుకోవాలంటే అధిక ఖర్చవుతుందన్నారు. ఆసుపత్రిలో వ్యాక్సిన్ల కొరత లేదని తెలిపారు.

వజ్రాల వేటకని వెళ్లి..

తప్పిపోయిన యువకుడు

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి మండలంలోని సలకనూతల గ్రామానికి చెందిన యువకుడు వజ్రాల వేటకని వెళ్లి తప్పిపోయిన ఉదంతం ఆలస్యంగా వెలుగు చూసింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బత్తుల సుందర్రావు, చెన్నమ్మ కుమారుడు బత్తుల రామాంజనేయులు రెండు వారాల క్రితం తన తల్లి, మరికొందరు గ్రామస్తులతో కలిసి వజ్రాల వేట కోసమని కర్నూలు జిల్లా జొన్నగిరి ప్రాంతానికి వెళ్లారు. అక్కడ రెండు మూడు రోజులు ఉన్న తరువాత కుమారుడు ఇంటికి వెళ్తానంటే తల్లి డబ్బులు ఇచ్చి పంపించింది. కొద్దిగా మతిస్థిమితం లేని ఈ వ్యక్తి అప్పటి నుంచి ఇంటికి చేరుకోలేదు. కుమారుడు బయలుదేరి వచ్చిన తర్వాత రెండు రోజులకు తల్లి ఇంటికి చేరింది. కుమారుడు ఇంటికి రాని విషయం గుర్తించిన ఆమె పలుచోట్ల విచారించింది. బంధుమిత్రులు ఇతర ఇరుగు పొరుగు గ్రామాల వారిని విచారించిన అనంతరం కుమారుడు కనబడటం లేదని ఆందోళన చెందుతూ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. కర్నూలు జిల్లా జొన్నగిరి ప్రాంతానికి బయలుదేరిన ఈ యువకుడు కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ ఎర్రగడ్డ సమీపంలో కనిపించినట్లు బంధువులు తెలిపారు. ఆ తరువాత అక్కడ కనిపించలేదని బంధువులు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. కుమారుడి ఆచూకీ ఎంతకీ తెలియకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మతిస్థిమితం లేని వ్యక్తి కావడంతో భార్య పుట్టింటికి వెళ్లిపోగా ఇతడు తల్లిదండ్రుల దగ్గర ఉంటున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పొదుపు పథకాలపై అవగాహన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని ఒకటో సచివాలయంలో 100 రోజుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఐసీడీఎస్ నాయుడుపాలెం సెక్టార్ సూపర్‌వైజర్ కేవీ సుబ్బమ్మ హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఎంపీడీవో వైవి నాగేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, సూపర్‌వైజర్ పద్మజ, పలు శాఖల అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన

ప్రజాశక్తి-రాచర్ల

రాచర్ల మండలం అక్కపల్లి గ్రామప్రజలు గత మూడు నెలలుగా త్రాగునీటి కోసం నానా అవస్థలు పడుతున్నారు. తాగునీరు అందించాలని భుదవారం గ్రామంలోని నాలుగు రోడ్ల కూడలిలో ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. గత మూడు నెలలుగా నీటి సమస్యపై అనేక మార్లు పాలకులకు, అధికారులకు చెప్పినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సమస్య పరిష్కరించక పోతే ఖాళీ బిందెలతో రాచర్ల ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇదే సమస్య జేపీ చెరువు గ్రామంలో కూడా ఉందని ఆ గ్రామ ప్రజలు కూడా తెలిపారు.

ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

శ్మశానవాటికలో జామాయిల్ తోట

ఆక్రమించి సాగు చేస్తున్న వీఆర్ఏ

ప్రజాశక్తి - మద్దిపాడు

అవినీతికి కాదేదీ అనర్హం అన్నట్లు అధికారుల తీరు ఉంది. భూములను కాపాడాల్సిన రెవెన్యూ ఉద్యోగి అయి ఉండి కూడా శ్మశాన స్థలాన్ని ఆక్రమించి జామాయిల్ తోట సాగు చేయడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల కేంద్రమైన మద్దిపాడులోని రెవెన్యూ శాఖలో వీఆర్ఏగా విధులు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి ఏడాదికాలంగా గుండ్లకమ్మ పరివాహక ప్రాంతంలో కొంత భాగాన్ని, శ్మశానంలో కొంత భాగాన్ని ఆక్రమించి జామాయిల్ తోటను సాగు చేస్తున్నాడు. ఈ విషయంపై విలేకరులు 15 రోజుల కిందట ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీనిపై వీఆర్వోను ప్రశ్నించగా ఆయన వీఆర్ఏకి ఫోన్ చేసి జామాయిల్ తోట తొలగించమని చెప్పినా ఎందుకు తీసివేయలేదని ప్రశ్నించారు. తాను ఇక్కడ జామాయిల్ తోట వేయడానికి సుమారు రెండు లక్షలు ఖర్చు అయిందని ఆ డబ్బు ఎవరిస్తారు? అంటూ ప్రశ్నించడం గమనార్హం. గతంలో ఇక్కడ పనిచేసిన తహశీల్దార్ రజనీకుమారి తనకు జామాయిల్ తోట వేసుకోమని చెప్పడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో ఆక్రమణలకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకొని, వాటిని ఆక్రమించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆక్రమించి సాగు చేసుకుంటున్న జామాయిల్ తోట

'ఆంధ్రకేసరి' వైస్‌ఛాన్సలర్‌ను కలిసిన గోన రంజిత్

ప్రజాశక్తి - గిద్దలూరు

ఆంధ్రకేసరి యూనివర్సిటీ నూతన వైస్‌ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ డీవీఆర్ మూర్తి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఆయనను గిద్దలూరు సెయింట్ పాల్స్ విద్యాసంస్థల అధినేత గోన ఆశీర్వాదం కుమారుడు గోన రంజిత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఒంగోలులోని ఆంధ్రకేసరి యూనివర్సిటీలోని ఆయన ఛాంబర్‌లో కలిసిన గోన రంజిత్ ఆంధ్రకేసరి యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్‌గా ఎన్నికవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించారు

ఆటో బోల్తా.. ఒకరు మృతి

నలుగురికి గాయాలు

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి ఒకరు మృతి చెందగా నలుగురికి గాయాలైన సంఘటన మండలంలోని అరివేముల గ్రామం వద్ద బుధవారం జరిగింది. మండలంలోని పెదగోగులపల్లి గ్రామానికి చెందిన పలువురు మహిళలు తుమ్మకుంట్లలో జరుగుతున్న ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆటోలో వెళ్లారు. కార్యక్రమం అనంతరం తిరిగి స్వగ్రామమైన పెదగోగులపల్లికి వెళుతుండగా అరివేముల గ్రామం వద్ద మలుపులో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ గుర్రం పెద్ద గురవయ్య(65) అక్కడికక్కడే మృతిచెందాడు. ఆటోలో ఉన్న గుడిపాటి నాగమ్మ, వేల్పుల చిన్న గురవమ్మలకు తీవ్ర గాయాలు కాగా ప్రైవేట్ వాహనంలో వైద్యశాలకు తరలించారు. భైరబోయిన గురవమ్మ, నాగమ్మలకు స్వల్ప గాయాలు కాగా 108 వాహనంలో ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఎస్ఐ ప్రేమ్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు

ప్రజాశక్తి-టంగుటూరు

బాలికపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిపై టంగుటూరు పోలీస్ స్టేషన్‌లో ఫోక్సో చట్టం క్రింద బుధవారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. టంగుటూరు వాణీ నగర్‌లో నివాసం ఉంటున్న విజయ్ అనే వ్యక్తి కొయ్య పని చేస్తూ జీవనం సాగిస్తుంటాడు. ఆయన భార్య చనిపోవడంతో నిత్యం మద్యం తాగి తిరుగుతుంటాడు. ఈ క్రమంలో పదోతరగతి చదువుతున్న ఓ బాలిక పాఠశాలకు వెళ్లి వచ్చేటప్పుడు విజయ్ ఇంటికి వెళ్లేది. విజయ్ ఆ బాలికతో తాత అని పిలిపించుకుంటూ చనువుగా ఉండేవాడు. ఈ క్రమంలో మూడు రోజుల క్రితం బాలికకు మాయమాటలు చెప్పి ఇంటిలోనికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. దీంతో బాలిక కేకలు వేయగా స్థానికులు వచ్చి విజయ్‌కి దేహశుద్ధి చేశారు. ఈ ఘటనపై బాలిక కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కనిగిరి డియస్‌పి రామరాజు, శింగరాయకొండ సిఐ రంగనాద్ బుధవారం టంగుటూరు స్టేషన్‌కు వచ్చి కేసుపై విచారించరు. బాలికను వైద్య పరీక్షల కోసం ఒంగోలు వైద్యశాలకు తరలించారు. వైద్యుల నివేదిక అనంతరం అన్ని విషయాలు తెలియ పరుస్తామని పోలీసులు తెలిపారు.

చెంచుగూడెంలో వైద్యశిబిరం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో గల ఇష్టకామేశ్వరి గిరిజన గూడెంలో బుధవారం స్టేట్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, సెంట్రల్ ఆఫీసర్ డాక్టర్ విశాల్ కతారియాల ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. అక్కడి చెంచులకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. మలేరియా పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం డాక్టర్లు షహనాజ్, వాణిశ్రీ, వెంకటాద్రిపాలెం వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు నాయక్, వైద్య సిబ్బంది సుజాత, జానారెడ్డి, నలగాటి వెంకట్రామయ్య నాయుడు, మాధవీలత తదితరులు పాల్గొన్నారు

టోల్‌ప్లాజా కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

చాలీచాలని వేతనాలతో గత 20ఏళ్లుగా పనిచేస్తున్న బొల్లాపల్లి టోల్ ప్లాజా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఇతర న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని గత కొద్ది రోజులుగా ఆందోళన చేస్తున్న టోల్‌ప్లాజా కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం చర్చలకు పిలిచిన సిహపురి ఎక్స్ ప్రెస్ వే యాజమాన్యం నిరంకుశంగా వ్యవహరించడం దుర్మార్గమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ ఆరోపించారు. గత వారం రోజులుగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టోల్ ప్లాజా నుండి కార్యాలయం వరకు కార్మికులు శాంతియుతంగా నిరసనలు తెలిపారు. ఎట్టకేలకు కార్మికులను బుధవారం చర్చలకు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శివరామకృష్ణ, ప్రాజెక్ట్ డైరెక్టర్ శివకుమార్ చర్చలకు పిలిచారు. ప్రస్తుతం యాజమాన్యం అందిస్తున్న వేతనానికి 30శాతం అదనంగా కలిపి

అర్ధనగ్నంగా నిరసన తెలుపుతున్న టోల్‌ప్లాజా కార్మికులు

చెల్లించాలని కార్మికులు కోరితే కంటితుడుపు చర్యగా యాజమాన్యం సంవత్సరానికి ఒక్క సారి బోనస్ ఇస్తామని చెప్పడం దారుణమని అన్నారు. యాజమాన్యం కార్మికుల డిమాండ్లు పరిష్కరిస్తామని హామీ ఇవ్వకపోవడంతో కార్మికులు బయటికి వచ్చి రేసి కార్యాలయం ముందు అర్ధనగ్నంగా నిలబడి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నేటి ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచడానికి టోల్ ప్లాజా యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న కార్మికుల పాత బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. జాతీయ రహదారిపై విధులు నిర్వహిస్తున్న కార్మికులకు రక్షణ పరికరాలు అందించాలని కోరారు. ఉద్యోగులకు పని సర్దుబాటు సౌకర్యం తిరిగి కల్పించాలని కోరారు. సంస్థలో విధులు నిర్వహిస్తున్న ప్రతి కార్మికుడికి రెండున్నర రోజులు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని కోరారు. హౌస్ కీపింగ్ సిబ్బందిని యధావిధిగా కంపెనీ సిబ్బందిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. క్యాంటీన్‌ను తిరిగి పునరుద్ధరించి సబ్సిడీతో భోజనాన్ని అందించాలని కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి రాజశేఖర్, సిరికొండ శ్రీనివాసరాజు, కోశాధికారి తొట్టెంపూడి కిషోర్, శ్రీనివాస్, మోహన్, టోల్ ప్లాజా కార్మికులు పాల్గొన్నారు.

విభజన చట్ట ప్రకారం నిధులు కేటాయించాలి

ప్రజాశక్తి - రేపల్లె

కేంద్ర బడ్జెట్‌లో మాటలు ఘనం, నిధులు స్వల్పంగా వచ్చాయని, రాష్ట రాజదాని నిర్మాణంకి అప్పుగా నిధులు ఇవ్వటం సిగ్గుచేటని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ మణిలాల్ అన్నారు. కేంధ్ర ప్రభుత్వ బడ్జెట్ రాష్ట్ర ప్రజలకు తీవ్ర నిరాశ కలిగించిందని అన్నారు. మాటలు ఘనం. చేతులు శూన్యం అన్నట్లుగా ఉందని ఆరోపించారు. ఎన్నికల అనంతరం రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని, భారీగా నిధులు వస్తాయని, విభజన చట్టంలోని అన్ని అంశాల అమలుకు నిధులు ఇస్తారని ఆశించిన ప్రజలకు నిరాశే ఎదురైందని అన్నారు. పైగా సంక్షోభంలో ఉన్న విశాఖ ఉక్కును ఆదుకోకపోగా గతం కన్నా రూ.632 కోట్లు తగ్గించారని ఆరోపించారు. విశాఖ పోర్టుకు రూ.125కోట్లు కోత పడిందని వివరించారు. రాష్ట్రం పట్ల బిజెపికి సవతి తల్లిప్రేమకు నిదర్శమని తెలిపారు. ఆర్థిక మంత్రి ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్ పేరు పలుసార్లు ప్రస్తావించారని, కానీ నిధుల కేటాయింపు నిరాశ కలిగించిందని తెలిపారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకుడు మణిలాల్

రాజధాని అమరావతికి రూ.15వేల కోట్లు వివిధ ఆర్థిక సంస్థల ద్వారా ఇప్పిస్తామనటం, రాజదానికి నేరుగా గ్రాంటుగా ప్రకటించకపోవటం సిగ్గు చెట్టు అన్నారు. పోలవరం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, విభజన హామీల అమలుకు కట్టుబడి ఉంటామని చెప్పారే తప్ప వాటికి నిధులు ప్రస్తావన లేదని తెలిపారు. పోలవరానికి రూ.12వేల కోట్లు రావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినప్పటికీ బడ్జెట్లో స్పందన లేదని అన్నారు. నిర్వాసితులను గాలికి వదిలేశారని అన్నారు. ప్రత్యేక హెూదా ఉసేలేదని, రైల్వేజోన్, కడపఉక్కు, మెట్రో, విద్య, వైద్య సంస్థలు, చట్టబద్ధమైన హామీలు బడ్జెట్లో చోటు చేసుకోలేదని పేర్కొన్నారు. గత 11ఏళ్ల నుండి విభజన చట్ట ప్రకారం నిధులు కేటాయించకుండా బిజెపి నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ఈ బడ్జెట్లోనూ ఆశించిన రీతిలో కేటాయింపులు లేవని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, తెలుగుదేశం, జనసేనలు కేంద్రం, బిజెపిపైన రాజకీయ ఒత్తిడి తేవాలని సూచించారు. బడ్జెట్లో మాటలతో సంతృప్తి పడకుండా స్పష్టమైన నిధులు సాధించాలని కోరారు. రాష్ట్ర ప్రజలు కేంద్రాన్ని, బిజెపిని నిలదీయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వాములైన తెలుగుదేశం, జనసేనలపైన ఒత్తిడి తేవాలని, పార్లమెంటులో మన ఎంపీలు న్యాయం కోసం పోరాడాలని అన్నారు. సమావేశంలో సీపీఎం పట్టణ నాయకులు కె ఆశీర్వాదం, కె రమేష్, కెవి లక్ష్మణరావు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కారించాలి

ప్రజాశక్తి - బాపట్ల

విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు సత్వరమే పరిష్కరించాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు కోరారు. విద్యా రంగం సమస్యలపై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డిఆర్ఒ, డిఇఒకు వినతి పత్రాలు బుధవారం అందజేశారు. రాష్ట్రంలో విద్యారంగ సంస్కరణల ఫలితంగా విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని పేర్కొన్నారు. వివిధ యాజమాన్యాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా వున్నాయని అన్నారు. జిఓ 117రద్దు చేసి జిఓ ఎంఎస్ నెం.58 ప్రకారం ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు. ప్రీ ప్రైమరితో పాటు 1 నుండి 5 తరగతులను ఒకే పాఠశాలగా నడపాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సిలబస్, ఒకే పరీక్షా విధానం అమలు చేయాలని అన్నారు. హైస్కూల్లో తెలుగు, ఇంగ్లీషు రెండు మీడియంలను సమాంతరంగా కొనసాగించాలని కోరారు. ఒక కిలో మీటరు పైబడి దూరం నుండి వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని అన్నారు. స్థానిక ప్రాంతాల పరిస్థితులను బట్టి మధ్యాహ్న భోజన పథకం మెనూ సవరించాలని కోరారు. మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో పోస్టులను అప్ గ్రేడ్ చేసి పదోన్నతులు, బదిలీలు వెంటనే జరిపించాలని కోరారు. మున్సిపల్ టీచర్ల పిఎఫ్ సమస్యను పరిష్కారం చేయాలని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్లస్ టూ చేయాలని, మరికొన్ని సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా బాద్యులు వినయ్ కుమార్, వెంకటేశ్వరెడ్డి, సురేష్, శ్రీనివాసరావు, చక్రధర్, నన్నోరయ్య, రాజేష్, శ్రీనివాసరెడ్డి, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న యూటీఎఫ్ నాయకులు

ఊరచెరువులో ఆక్రమణల పరిశీలన

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని దామావారి పాలెం సమీపంలోని ఊర చెరువు ఇప్పటికే కొందరు అక్రమంగా గృహ నిర్మాణాలు సాగించారు. ఇటీవల దామవారిపాలెం వాసులు ఊర చెరువు మరింత అన్యాక్రాంతం అవుతుండగా జిల్లా అధికారులకు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేయడంతో 95సర్వే నెంబర్లోని వివాదాస్పద భూమిని జాయింట్ కలెక్టర్ బి సుబ్బారావు, చీరాల ఆర్డీఒ సూర్యనారాయణరెడ్డి బుధ వారం పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో ఈ భూమిలో పరిశీలించి నివేదిక అందించాలని మండల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ఐ శంకర్ (రామారావు), విఆర్ఒ భాష, జిల్లా సర్వేయర్, మండల సిబ్బంది పాల్గొన్నారు

చెరువు స్థలాన్ని పరిశీలిస్తున్న జెసి సుబ్బారావు

ఇసుక అక్రమాలను తేల్చాలి

ప్రజాశక్తి -మార్టూరు రూరల్

చట్టంలోని లొసుగులను అడ్డం పెట్టుకొని గత ప్రభుత్వంలోని వైసిపి పెద్దలు పాత్రధారులు, సూత్రధారులై రాష్ట్రంలో ఇసుక అక్రమ వ్యాపారానికి తెరలేపారని ఎం ఎల్ఎ ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. అక్రమార్కులను కఠినంగా శిక్షించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు ఇసుకను ఆదాయం వనరుగా మార్చుకొని అక్రమార్జనకు పాల్పడ్డారని అన్నారు. వైసిపి ప్రభుత్వం సాగించిన అరాచకం, దౌర్జన్యాలపై ఎన్నో సందర్భాల్లో టిడిపి ప్రజా పోరాటాలు నిర్వహించినప్పటికీ వైసిపి ఏమాత్రం ఖాతరు చేయలేదని అన్నారు. జేపీ వెంచర్స్‌ను అడ్డం పెట్టుకొని అక్రమాలకు తెరతీశారని ఆరోపించారు. మైనింగ్ డైరెక్టర్ వెంకటరెడ్డిని కీలు బొమ్మగా మార్చి ప్రభుత్వ రాయల్టీ చెల్లించకుండా కుట్రలకు పాల్పడటం దారుణం అన్నారు. వైసిపి ప్రభుత్వం తీసుకున్నఅనాలోచిత నిర్ణయాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడిందన్నారు. ప్రజల ఆస్తులు, సంపదను కొల్లగొట్టేందుకు భూమిపై ప్రజల హక్కులు హరించేందుకే వైసీపీ ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్టును అమలు చేసిందని ఆరోపించారు. ఈ యాక్టుతో ప్రజలు నిద్రలేని రాత్రులు గడిపారని అన్నారు. ఈ నల్ల చట్టాన్ని రద్దు చేస్తామని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం చంద్రబాబునాయుడు రద్దుచేశారని తెలిపారు.

ఏలూరి సాంబశివరావు

చంద్రబాబుతో మంత్రి, ఎమ్మెల్యేలు

వెనుకబడిన జిల్లాగా గుర్తించడంపై హర్షం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చడంపై జిల్లా మంత్రులు, టీడీపీ ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, మంత్రులు, ఎమ్మెల్యేలు చంద్రబాబును కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మాట్లాడుతున్న విజయకుమార్

జనసేన సభ్యత్వ నమోదు ప్రారంభం

ప్రజాశక్తి - పర్చూరు

జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్, మన్యం శ్రీకాంత్ ఆధ్వర్యంలో పార్టీ నేతలు సభ్యత్వాలను బుధవారం ప్రారంభించారు. ప్రజల సంక్షేమాన్ని కోరే పవన్ కళ్యాణ్ జనసేన స్థాపించారని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి పదంలో నడిపించేలా కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎన్నారై జనసేన యువ నాయకులు మన్నెం శ్రీకాంత్, కటారి సురేంద్ర, విన్నకోట అజయ్, ఎ సతీష్, కారంపూడి తేజ, రంగిశెట్టి ఆంజనేయులు, కోట మణి, తులసి అప్పారావు, ఆర్ మారుతి, ఆర్ రామారావు పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి - వేమూరు

అమర్తలూరు జెడ్‌పి ఉన్నత పాఠశాలకు బుధవారం ప్రముఖ సాఫ్ట్వేర్ ఇంజనీర్ పులిపాక రమేష్ ఇంగ్లీష్ గ్రామర్, కంప్యూటర్ సైన్సెస్ పుస్త కాలను హెచ్ ఎం కనపర్తి నిరీక్షణ రావుకు బుధ వారం అందజేశారు. విలువైన 25 పుస్తకాలను వ్యక్తిగతంగా విద్యార్థుల కొరకు అందజేసినట్లు నిరీక్షణరావు తెలిపారు. ఇంగ్లీష్ గ్రామర్, కంప్యూటర్ సైన్సెస్ ప్రస్తుత మానవాళికి ఎంతో దోహద పడతాయని అన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందించిన రమేష్‌కు పాఠశాల హెచ్ఎం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఇంగ్లీష్, కంప్యూటర్ పుస్తకాలు అందజేస్తున్న రమేష్

విద్యార్థులకు క్రీడా పోటీలు

ప్రజాశక్తి - అద్దంకి

జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) ప్రవేశపెట్టి 4వ వార్షికోత్సవం సందర్భంగా డిఇఒ, సమగ్ర శిక్ష ఎపిసి సూచనల మేరకు కోటికలపూడి యుపి పాఠశాల్లో క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో క్రీడా పోటీలు నిర్వహించారు. శరీర సౌష్టం, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈనెల 29 వరకు వారం రోజుల పాటు మండలంలోని అన్ని పాఠశాలల్లో శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎంఇఒ బి సుధాకరరావు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకట్రావు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 5
గురువారం 25 జులై 2024

పెట్టుబడి సాయం అందేనా..?

- ఏడాదికి రూ.20 వేలు ఇస్తామన్న చంద్రబాబు
- ఇంకా ప్రకటించని వైనం
- అన్నదాతల ఎదురుచూపు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అడపాదడపా కురుస్తున్న వర్షాలతో రైతులు ఖరీఫ్ పంటల సాగుకు సమాయ త్తమవుతున్నారు. కొత్తగా కొలువుదీరిన కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా రైతులకు ఏడాదికి రూ. 20 వేలు పెట్టుబడి సాయంగా ఇస్తామని ప్రకటించింది. ఇప్పటి వరకు ఆ దిశగా అడుగులు వేయలేదు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ పథకానికి సంబంధించిన తొలి విడత సాయంగా రూ.2 వేలు వంతున రైతుల ఖాతాల్లో జమ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పెట్టుబడి సాయంపై ఊసే లేదు. వాస్తవానికి మే నెలలోనే రైతు భరోసా నగదు రూ.5,500 ఇవ్వాల్సి ఉండగా, ఎన్నికల కోడ్ అమలుతో అది కాస్త ఆగిపోయింది. పిఎం కిసాన్ నగదు దుక్కులు, విత్తనాలు, కూలీల ఖర్చులకు కాస్త ఉపయోగపడింది. ఎరువులు, పురుగు మందులకు రైతులు అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ సాయం కోసం అన్నదాతలు ఎదురుచూస్తున్నారు.

సాగు ఆరంభంలోనే..

పంటల సాగుకు పెట్టుబడి కోసం రైతులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో గత ప్రభుత్వం సాగు ఆరంభంలోనే పెట్టుబడి సాయాన్ని అందించేది. పిఎం కిసాన్ సాయం రూ.6 వేలు, రైతు భరోసా రూ.7,500 కలిపి ఏటా రూ.13,500 మూడు విడతలుగా రైతులకు అందేది. యర్రగొండపాలెం వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, పెద్దదోర్నాల మండలాలు ఉన్నాయి. ఆయా మండలాల్లోని సుమారు 36 వేల మంది రైతులకు ఏడాదికి రూ.48.60 కోట్లు అందేవి. భూ యజమానులతో పాటు ఎలాంటి భూమిలేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన కౌలు రైతులతో పాటు దేవాదాయ, అటవీ, వక్ఫ్‌బోర్డు భూములు సాగుచేసే రైతులకు రైతు భరోసా సాయం కింద పెట్టుబడి సాయం అందేది.

దుక్కి దున్నుతున్న రైతు

పెట్టుబడి సాయం కోసం ఎదురుచూపులు..

ప్రస్తుతం నియోజకవర్గంలో పంటల సాగు పనులు ప్రారంభించారు. పత్తి, కంది పంటలు సాగు చేశారు. మిరప నార్లు పోశారు. అదును చూసి అన్ని పంటలు సాగు చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. పంటల సాగుకు ఎకరాకు రూ.12 వేల నుంచి రూ.15 వేల వరకు పెట్టుబడి అవసరం. గతంలో పిఎం కిసాన్‌తో పాటు రైతుభరోసా నగదు ఒకేసారి అందు తుండడంతో పెట్టుబడికి ఉపయో గపడేది. ఇప్పుడు పిఎం కిసాన్ రూ.2 వేలు మాత్రమే అందడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20 వేలు అందజేస్తామని టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులు గడిచినా రైతు పెట్టుబడి సాయంపై ఇంత వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో సాగు ఖర్చులకు అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొందని అన్నదాతలు వాపోతున్నారు.

పంట సాయం అందజేయాలి

దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి,
రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి

ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసేందుకు రైతులు అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. టిడిపి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెట్టుబడి సాయం రూ. 20 వేలు రైతుల ఖాతాలో జమ చేయాలి. దీంతో రైతులకు ఖరీఫ్‌లో కొంత మేరకు వెసులుబాటు కలుగుతుంది.

అప్పు చేసి పంటలు సాగు

రాత్లావత్ తిరుపతి నాయక్, రైతు,
మూలమడుగు తాండా

అప్పు చేసి పంట సాగు ప్రారంభిస్తున్నాం. ఎకరా సాగుకు సుమారు రూ.15 వేలు పెట్టుబడి అవసరం. గతంలో పిఎం కిసాన్‌తో పాటు రైతు భరోసా ఒకేసారి వస్తుండడంతో పెట్టుబడికి కాస్త ఊరట కలిగేది. ఇప్పుడు పిఎం కిసాన్ రూ.2 వేలు మాత్రమే అందడంతో పంట సాగుకు అప్పు చేయాల్సి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెట్టుబడి సాయం అందిస్తే బాగుంటుంది.

నాంచారమ్మ తిరునాళ్ల సందర్భంగా ఉచిత వైద్య సేవలు

- డాక్టర్ చాపల వంశీకృష్ణ వెల్లడి

ప్రజాశక్తి - కొత్తపట్నం

కొత్తపట్నం గ్రామం లోని నాంచారమ్మ తల్లి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వ ర్యంలో ఉచిత వైద్యసేవలు అందిస్తున్నట్లు హాస్పిటల్ అధినేత డాక్టర్ చాపల వంశీకృష్ణ తెలిపారు. నాంచరమ్మ తల్లి గుడి ఎదురుగా ఉన్న హెల్త్ సబ్ సెంటర్‌లో ఈనెల 24 నుంచి 28 వరకూ ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకూ వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. తిరునాళ్లకు వచ్చే భక్తులకు అవసరమైన పరీక్షలు, ఫస్ట్ ఎయిడ్ చేసి మందులు ఉచితంగా అందజేస్తామని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఉచిత వైద్య శిబిరం తిరునాళ్ల జరిగే అయిదు రోజులు ఉంటుందన్నారు. అనుభవజ్ఞులైన వైద్యులు, సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. తిరునాళ్లలో ఆరోగ్యపరంగా ఎవరికైనా ఏదైనా ఎమర్జెన్సీ వచ్చినప్పుడు హెల్ప్‌లైన్ నంబర్ 8184828282 ను సంప్రదించాలని డాక్టర్ వంశీకృష్ణ కోరారు.

పనిచేయని ఈవిఎంలు తరలింపు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పనిచేయని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను బెంగళూరులోని బెల్‌కంపెనీకి తరలించారు. ఇప్పటివరకు వీటిని ఒంగోలు భాగ్యనగర్ లోని ఈవిఎంల గోదాములలో భద్రపరిచారు. జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో బుధవారం పరిశీలించి పోలీసు ఎస్కార్ట్‌తో బెంగుళూరు తరలించారు. తరలించిన వాటిలో 72 కంట్రోల్ యూనిట్లు, 95 బ్యాలెట్ యూనిట్లు 95, 155 వివిప్యాట్స్ ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, టిడిపి ప్రతినిధి కాలేషా బేగ్, వైసిపి ప్రతినిధి దామరాజు క్రాంతికుమార్ బిజెపి ప్రతినిధులు బసినేపల్లి రాజశేఖర్, గుర్రం సత్యం, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి షేక్ రసూల్, బిఎస్‌పి ప్రతినిధి యర్రయ్య ఉన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

వ్యాపారాలకు రుణసదుపాయం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో విభిన్న వ్యాపారాలు నిర్వహించే పారిశ్రామిక వేత్తలకు రుణసదుపాయం కల్పించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ సీనియర్ బ్రాంచి మేనేజర్. శ్రీనివాసరావు తెలిపారు. ఒంగోలు లోని తమ బ్రాంచ్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తయారీ, సర్వీసు రంగాలతో పాటు వాణిజ్య రంగానికి కూడా రుణ సదుపాయం కల్పించనున్నట్లు వివరించారు. వర్కింగ్ క్యాపిటల్ కు రుణ సదుపాయం కల్పించనున్నట్లు వివరించారు. డిఐఇపిసి సభ్యులు వి. భక్త వత్సలం మాట్లాడతూ ఎపిసిఎఫ్‌సిలో సింగిల్ విండో సిస్టం అమలు జరుగుతుండటంతో వ్యాపార వేత్తలకు మేలు కలుగుతందన్నారు. జిల్లాలో అనేక రంగాలకు రుణ సదుపాయం కల్పించి ఉపాధి అవకాశాలను మెరుగుపర్చినట్లు తెలిపారు. కేంద్రం బడ్జెట్ లో పారిశ్రామిక రంగానికి రూ. 44వేల కోట్లు కేటా యించడం పట్ల భక్త వత్సలం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర బాబు, శ్రీనివాస రావు, అనంత్ వంశీ, వాసుదేవరావు, నరసింహారెడ్డి ప్రవిల్లక పాల్గొన్నారు.

నూతన కమిటీ ఇదే

ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు ఫొటో - వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా దగ్గుపాటి వెంకట్రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ఏ1 కన్వెన్షన్ హాలులో ఫొటో - వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ కొత్త కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ఎన్నికను జెమిని శ్రీనివాసరావు, మట్టా సత్యం, ఉదయ్ హరిబాబు నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా దగ్గుపాటి వెంకట్రావు, ఉపాధ్యక్షులుగా ఉప్పుటూరి చంద్ర, కార్యదర్శిగా దొడ్డా చంద్రశేఖర్, షేక్ రసూల్, సంయుక్త కార్యదర్శులుగా చెన్నుపాటి భాస్కరరావు, గోపిశెట్టి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జెమిని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇది ఫొటో గ్రాఫర్స్ కుటుంబమని సమస్యలను అందరమూ కలసి పరిష్కరించుకోవాలన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు దగ్గుపాటి వెంకట్రావు మాట్లాడుతూ వెల్ఫేర్ కార్యక్రమాలు నిర్వహిస్తూ సభ్యులందరికీ అందుబాటులో ఉంటూ అసోసియేషన్‌ను ఆదర్శంగా నడుపుతామన్నారు. అనంతరం సీనియర్ ఫొటో గ్రాఫర్స్ పద్మ స్టూడియో మహేశ్వరరావు, స్టార్ స్టూడియో రామ చంద్రరావు, రేఖా స్టూడియో లక్ష్మయ్య, గోపికష్ణ స్టుడియో గోపి, సిరి వీడియో రమేష్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్యదర్శి శర్వాణి సురేష్, కఠారి లక్ష్మణరావు, సారిక శ్రీను, నిమ్మగడ్డ రమేష్, బంగారు, మన వెంకటేష్, ప్రదీప్, ఒంగోలు నగరంలోని ఫొటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్ కలర్ ల్యాబ్స్, మిక్సింగ్ సెంటర్స్, ఫొటో గూడ్స్, ఫ్రేమ్ వర్క్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సిసి కెమెరాలపై అవగాహన

బాపట్ల జిల్లా ఎస్‌పి తుషార్ దూడి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

మాట్లాడుతున్న ఎస్‌పి తషార్ దూడి

నేరాల నియంత్రణ, పరిశోధనలో సిసి కెమెరాలు పాత్ర కీలకమని ఎస్‌పి తుషార్ డూడి తెలిపారు. సిసి కెమెరాల ఆవశ్యకతను గురించి బుధవారం వివరిం చారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నేరాలు జరుగుతున్న తీరు, నేరస్తులు నేరం చేసే విధానం అనేక రకాలుగా ఉంటు న్నాయన్నారు. అందువల్ల నేరాలను చేధించడం పోలీస్ శాఖకు సవాలుగా మారుతుందన్నారు. సిసి కెమెరాల ఆధారంగా నేరాలను వేగవంతంగా చేధించవచ్చునని తెలిపారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ముఖ్యమైన ప్రాంతాలు, కూడళ్ళు, రద్దీ ప్రదేశాలలో సిపి కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సిపి కెమెరాలు వున్న ప్రదేశాలలో నేరస్తులు నేరాలు చేయడాన్ని బయపడతారని తెలిపారు. మహిళలకు, వ్యాపారులకు భద్రత పెరుగుతుందన్నారు. నేరం జరిగిన తర్వాత నిందితుల కదలికలను గుర్తించడానికి, నిందితులు ఎవరనేది తెలుసుకోవడానికి సిసి కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. సిసి కెమెరాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి, వాటి ఆవశ్యకతను గురించి ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులకు సూచించారు. గతంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. సిసి కెమెరాల వల్ల 24/7 గంటలు నిఘా ఉంటుందన్నారు. దుకాణాల వద్ద, ఇంటి పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. ప్రధానంఆ ఒంటరిగా ఉండే మహిళలు తమ ఇంటి పరిసరాలల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

వ్యర్థాల తొలగింపును పర్యవేక్షిస్తున్న మురళీకృష్ణ

పంట కాలవల్లో వ్యర్థాలు తొలగింపు

ప్రజాశక్తి - కొల్లూరు

శాసన సభ్యులు నక్క ఆనందబాబు ఆదేశాల మేరకు సాగర్ కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ ఛైర్మన్, తెలుగుదేశం మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ ఆధ్వర్యంలో సాగునీటి కాలువల్లో మురుగు, పూడిక తొలగించారు. గత ప్రభుత్వం ఐదేళ్ళ నిర్లక్ష్యం వహించడంతో పేరుకుపోయిన తూటి కాడ, గుర్రపు డెక్క వ్యర్థ పదార్థాలను బుధవారం తొలగించారు. గుర్రపు డెక్క, తూటి కాడపై మందులు పిచ్చికారి చేశారు. పనులను మురళీకృష్ణ, రైతులు, కౌలు రైతులు పర్యవేక్షించారు.

రథం నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సతీష్ ప్రభాకర్

రథం నిర్మాణాన్ని పూర్తి చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల

స్థానిక భావన్నారాయణ స్వామి రథం పనులను త్వరితగతిన పూర్తి చేసి దేవస్థానం సందర్శకులకు అందుబాటులో ఉంచాలని కాంట్రాక్టర్‌ను మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ కోరారు. పట్టణంలోని తూర్పు సత్రం స్థలంలో నిర్మాణం జరుగుతున్న రాజ్యలక్ష్మి సమేత క్షీర భావనారాయణ స్వామి రథం పనులను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.కోటి వ్యయంతో భావదేవుని రథం నిర్మించాలని ప్రతిపాదనలు చేయగా రూ.85లక్షలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. మరో రూ.15లక్షల తాను స్వామి వారి రథం నిర్మాణానికి విరాళంగా అందజేసినట్లు పేర్కొన్నారు. ఈపాటికే చాలా వరకు పనులు అయ్యాయని తెలిపారు. త్వరలో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, బాబు నాగేంద్ర, కోట్ల రామకృష్ణ, మోహన్ గౌడ్, బొడ్డు కృష్ణ చైతన్య, నాసిన మణికుమార్, కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

బంగారం వేలం పేరుతో మోసం

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని భీమవరం గ్రామానికి చెందిన ఓ మహిళకు బ్యాంకులో తమ బంగారం వేలంకి వచ్చిందని, తను బ్యాంకు అధికారినని గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి నగదు కాజేసిన ఘటన బుధవారం వెలుగు చూసింది. మీ బంగారం వేలం వేయకుండా ఉండాలంటే ఇవాళ రూ.37వేలు బ్యాంకుకు జమ చేయాలని నమ్మబలికాడు. దీంతో ఆ మహిళ గాబరాగ అతను చెప్పిన ఫోన్ నెంబర్‌కు రూ.37వేలు ఫోన్ పే చేసింది. అనంతరం అనుమానం వచ్చి ఇంకొల్లు స్టేట్ బ్యాంకుకు విచారించుకుంది. నీవు మోసపోయావని, బ్యాంకు అధికారులు ఎవరూ నీకు ఫోన్ చేయలేదని, బంగారం బ్యాంకులో వేలంకు రాలేదని బ్యాంకు అధికారి చెప్పటంతో ఆమె నివ్వెర పోయింది. మండలంలోని భీమవరం గ్రామానికి చెందిన పాటిబండ్ల పద్మావతికి బుధవారం ఒక ఫోన్ కాల్ వచ్చింది. తను బ్యాంకు అధికారినని, మీ బంగారం వేలానికి వచ్చిందని, ఈరోజు డబ్బులు కట్టకుంటే బ్యాంకులో వేలం వేస్తామని ఫోన్లో చెప్పాడు. దీంతో ఆమె ఫోన్ పే ద్వారా రూ.37వేలు వెంటనే చెల్లించింది. తదుపరి బ్యాంకు అధికారులను కలవగా మోసపోయామన్న విషయం ఆమెకు అర్థమైంది. దీంతో ఆమె ఇంకొల్లు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. పోలీసులు సైబర్ క్రైమ్ నమోదు చేసి విచారించనున్నట్లు తెలిపారు.

తాగునీటి చెరువులకు చేరిన సాగర్ జలాలు

ప్రజాశక్తి - పంగులూరు

నాగార్జున సాగర్ నీటితో మంచినీటి చెరువులు కళకళ లాడుతున్నాయి. గత రెండు, మూడు రోజులుగా వస్తున్న సాగర్ నీరు మంచినీటి చెరువులకు పెట్టడం వలన ఈ ఏడాది తాగునీటికి ఇబ్బంది ఉండదని పలువురు చెబుతున్నారు. అయితే అద్దంకి బ్రాంచ్ కెనాల్ 18వ మైలు వద్ద వస్తున్న సాగర్ నీరు సక్రమంగా రాకపోవడంతో ఇబ్బంది ఎదురవుతుందని చెబుతున్నారు. ఏబీసీ హెడ్ వద్ద హెచ్చుతగ్గులుగా నీరు ప్రవహించడం వలన రామకూరు రెగ్యులేటర్ దగ్గర నీటిపారుదల సక్రమంగా ఉండటం లేదని రైతులు చెబుతున్నారు. ఒక్కోసారి తక్కువగా నీళ్ళు వస్తున్నాయని చెబుతున్నారు. ఈ విషయమై అద్దంకి సబ్ డివిజన్ డిఈ ఎస్ బాపయ్యను ప్రజాశక్తి వివరణ కోరగా ప్రస్తుతం బుధవారం మధ్యాహ్నం నుంచి పమిడిపాడు మేజర్ కు 250క్యూ సెక్కులు నీరు ప్రవహిస్తుందని చెప్పారు. రాత్రికి ఇంకా పెరిగే అవకాశం ఉందని చెప్పారు. ఈ మేజర్ కింద ఉన్న 12 నోటిపై చెరువులకు నీరు పంపిణీ జరుగుతుందని తెలిపారు. మరో రెండు రోజుల్లో చెరువులు మొత్తం పూర్తిగా నిండుతాయని తెలిపారు. మంగళవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు నీటి సరఫరా కొంత తగ్గటం వలన ఇబ్బంది అయిందని చెప్పారు. ఆర్డబ్ల్యుఎస్ ఎఈ శివయ్య, డిఈ మండలంలో తిరిగామని తెలిపారు. మండలంలో గుర్తించిన 10చెరువులు ఉండగా వాటిలో జనకవరం, ఆరికట్లవారిపాలెం, కళ్ళంవారిపాలెం, తూర్పు తక్కెలపాడు, తూర్పు కొప్పెరపాడు, నూజిల్లపల్లి చెరువులకు నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. కోటపాడు, కొండమంజులూరు, బూదవాడ, కొండమూరు చెరువులకు ప్రస్తుతం నీటి సరఫరా ఆగిందని చెప్పారు. మేజర్ కాలువల్లో నీటి సరఫరా సక్రమంగా లేకపోవడం వలన వీటికి నీటిపారుదల ఆగినట్టు చెప్పారు. పమిడిపాడు మేజర్‌కు ఈ రాత్రికి నీటి సరఫరా పెరగవచ్చని అధికారులు చెబుతున్నారని అన్నారు. సుమారు 300 క్యూసెక్కులు వస్తే మూడు రోజుల్లో చెరువులన్నీ నింపుకోవచ్చని అన్నారు. నోటిపై చెరువులు కాకుండా చిన్న మల్లవరం, పంగులూరులో రెండు, చందలూరు గ్రామాల్లోని చెరువులను కూడా ఈ సందర్భంగా నింపుకోవచ్చని అన్నారు. ఏదేమైనా ఈసారి మండలంలోని అన్ని చెరువులను సాగర్ నీటితో నింపుతామని శివయ్య తెలిపారు.

పమిడిపాడు మేజర్‌లో ప్రవహిస్తున్న సాగర్ నీరు

ఎంపిడిఒ రమణ ఆత్మహత్య బాధాకరం

ప్రజాశక్తి - అద్దంకి

ఎంపిడిఒగా పనిచేస్తున్న ఎం వెంకటరమణ పని ఒత్తిళ్లు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడం బాధాకర విషయమని ఎంపిడిఒ జీవి సత్యనారాయణ అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నరసాపురం ఎంపిడిఒగా విధి నిర్వహణలో కొంత మంది ఒత్తిళ్లకు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడి ప్రాణాలు పోగొట్టుకున్నారని అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూ రాలని, కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని ఎంపిడిఒతో పాటు సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. భవిష్యత్తులో ప్రభుత్వ అధికారుల విధి నిర్వహణకు ఒత్తిళ్లకు గురిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఒత్తిళ్లు పునరావడం కాకుండా అధికారుల విధులు నిర్వహణ యందు ఆత్మవిశ్వాసం నింపుటకు ప్రభుత్వం తగిన గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. నల్ల రిబ్బన్లు తగిలించి నిరసన తెలిపారు.

పంగులూరు : ఏలూరు జిల్లా నరసాపురం ఎంపిడిఒ వెంకట రమణరావు మరణం విషాదకరమని పంగులూరు ఎంపిడిఒ కె మ్యాత్యూబాబు అన్నారు. రమణారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నరసాపురం ఎంపిడిఒ వెంకట రమణారావు విజయవాడలోని ఏలూరు కాలువలో పడి మరణించిన విషయం తెలిసిందే. ఆయన మృతికి సంతాపంగా ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది, విస్తరణ అధికారి, కార్యదర్శులుఎంపీడీఒకు నివాళులర్పించారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో ఆయన చేసిన సేవలను కొనియాడారు.

భట్టిప్రోలు : నరసాపురం ఎంపిడిఒ వెంకట రమణరావు మృతికి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సంతాప వ్యక్తం చేశారు. ఎంపిడిఒ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో జరిగిన సంతాప సభలో పలువురు అధికారులు వెంకట రమణారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

వెలగపూడి సుబ్బారావు సేవలు అమూల్యం

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల పట్టణానికి శోభ కల్పించిన వారిలో వెలగపూడి సుబ్బారావు అగ్రగణ్యులని మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ అన్నారు. పురపాలక సంఘం మొట్ట మొదటి చైర్మన్ వెలగపూడి సుబ్బారావు 137వ జయంతిని ఫోరం ఫర్ బెటర్ ఆధ్వర్యంలో చంద్రశేఖర పార్కులో నిర్వహించారు. వెలగపూడి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణ తొలి చైర్మన్‌గా ఆయన బాపట్లకు విశేష సేవలు అందించారని అన్నారు. దాతృత్వాలకు ఆయన మారుపేరుగా నిలిచారని అన్నారు. పట్టణంలో బాలికల విద్యాలయం, అర్బన్ బ్యాంక్, రోటరీ క్లబ్ వంటి సంస్థల స్థాపనకు ఆయన మూల పురుషుడని చెప్పారు. న్యాయవాదిగా ఆయన నిబద్ధత, సేవా దృక్పథం అనన్య సామాన్యమైన వ్యక్తిత్వంతో పట్టణ అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు. నేటి తరం వెలగపూడి సుబ్బారావు ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. పట్టణం నడిబొడ్డున అరెకరం స్థలం బాలికల పాఠశాలకు దానం చేసిన ఆయన త్యాగం మరవ రానిదని తెలిపారు. సుబ్బారావు విగ్రహాన్ని సముచిత స్థానంలో నెలకొల్పుతామని హామీ ఇచ్చారు. ఫోరం కార్యదర్శి పిసి సాయిబాబు, ఎవివి ఉన్నత పాఠశాల హెచ్ఎం వై సత్యవతి, ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, చేజెర్ల సతీష్ పాల్గొన్నారు.

వెలగపూడి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నిర్మల్ కుమార్

గ్రంథాలయ పితామహునికి ఘన నివాళి

ప్రజాశక్తి - వేటపాలెం

గ్రంథాలయ ఉద్యమ నేత, గ్రంథాలయ పితామహుడుగా కీర్తి ప్రతిష్టలు అందుకున్న అయ్యంకి వెంకట రమణయ్య 134వ జయంతి వేడుకలు బుధవారం స్థానిక సారస్వతనికేతన గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆ మహనీయుని చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన గ్రంథాలయ ఉద్యమంలో జీవితాంతం విశేష కృషిసల్పి గ్రంథాలయ పితామహుడుగా పేరు గాంచాడని గ్రంథపాలకురాలు డి ధనమ్మ కొనియాడారు. కార్యక్రమంలో పంచాయితి సెక్రటరీ ఎం శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంటు టి కోటేశ్వరరావు, పంచాయితి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సంతమాగులూరు : స్థానిక శాఖ గ్రంథాలయం నందు గ్రంథ పాలకులు బాదం విజయ భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో గ్రంథాలయ పితామహులు అయ్యంకి వెంకట రమణయ్య 134వ జయంతి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పప్పు ధాన్యాల సాగులో మెలకువలు పాటించాలి

ప్రజాశక్తి - ముండ్లమూరు

మండలంలోని పులిపాడులో పప్పు ధాన్యాల సాగుచేసిన పంటలను వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినుము, పెసర సాగుచేసిన పంటలను సందర్శించారు. రైతులకు సూచనలు, సలహాలు చేశారు. పప్పు ధాన్యాల సాగులో కలుపు లేకుండా చూసుకోవాలన్నారు. పంటకాల పరిమితిలో మొదటి 30 రోజుల్లోపు కలుపు సమస్యను నివారించుకోవాలని అన్నారు. రైతులు వేసిన రెండు రోజులలోపు తేమ ప్రకారం మందులు పిచికారి చేసుకోవాలని అన్నారు.

అధ్యాపకుల పోస్టులకు ఆహ్వానం

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ కెఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల కొరకు దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టు నందు పిజిలో 55 శాతం మార్కులు కలిగి ఉండాలని తెలిపారు. నీట్ సెలెక్ట్ అయిన వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ బయోడేటా తోపాటు ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ కాపీ తీసుకోని ఈనెల 30లోపు కళాశాలలో ఉదయం జరుగు ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు.

జాషువాకు చిత్రపటానికి నివాళి

ప్రజాశక్తి - అద్దంకి

ఎపి ఎస్సీ, ఎస్టీ, బీసీ అండ్ మైనారిటీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో గుర్రం జాషువ 53వ వర్ధంతి కార్యక్రమాన్ని మెయిన్ రోడ్డులోని ప్రియదర్శిని ఫర్నిచర్ షాప్ వద్ద నిర్వహించి జాషువా చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు అధ్యక్షత వహించగా కవులు సాహితీవేత్తలు వారణాసి రఘురామశర్మ, రోటరీ ట్రెజరర్ మాలాది శ్రీనివాసరావు, అన్నంనేని వెంకటరావు, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, చిన్నపాటి రామాంజనేయులు, ఐక్య వేదిక ట్రెజరర్ చెన్నుపల్లి నాగేశ్వరావు, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ తాళ్లూరి బాబురావు పాల్గొన్నారు.

బాపట్ల : గుఱ్ఱం జాషువ 53వ వర్ధంతిని టిడిపి నాయకులు పఠాన్ రాజేష్ ఆధ్వర్యంలో బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ కార్యాలయం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. జాషువా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో సిరాజుద్దీన్, బొగిరి రామారావు, ప్రదీప్, వై కొండలు, జీ ప్రసాద్, మున్నా, వలి పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

ప్రజాశక్తి - కర్లపాలెం

పొదుపులు, రుణాలు సకాలంలో చెల్లించాలని ఏరియా కోఆర్డినేటర్, డిపిఎం ఉసురుపాటి సుబ్బారావు అన్నారు. స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంలో మహిళా సమాఖ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ప్రభుత్వం మహిళా పక్షపాతంతో జీవనోపాదుల మెరుగుకు ప్రాధాన్యత కల్పిస్తున్నారని అన్నారు. ముద్రా రుణాలు రూ.5లక్షల నుండి రూ.10లక్షల రుణపరిమితి పెంచినట్లు తెలిపారు. ఎపిఎం శ్రీనివాసులురెడ్డి సమావేశానికి ఎస్‌కె నసీమా అధ్యక్షత వహించారు.

ఆడపిల్లలను చదివిద్దాం

ప్రజాశక్తి - పంగులూరు

ఆడపిల్లలను చదివించి, వారి భవిష్యత్తును తల్లిదండ్రులు తీర్చిదిద్దాలని, ప్రభుత్వం ఆడపిల్లలకు అండదండలనిస్తుందని ఐసిడిఎస్ కొరిశపాడు ప్రాజెక్టు సిడిపిఒ కృష్ణకుమారి అన్నారు. రేణింగవరంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బేటి పడావో, బేటి బచావో నిర్వహించారు. గర్భవతులకు లింగ నిర్ధారణ పరీక్షలు చేయించకూడదని అన్నారు. తమకు పుట్టబోయేది ఆడపిల్ల, మగ బిడ్డ అని తెలుసుకునేందుకు ముందుగా కొంత మంది పరీక్షలు చేయిస్తున్నారని అన్నారు. అలా తెలుసుకోవడం చాలా పెద్ద నేరమని అన్నారు. అలా ఎవరైనా చేస్తే నేరస్తులు అవుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో ముప్పవరం ఐసిడిఎస్ సెక్టర్ సూపర్వైజర్ ఎన్ పద్మజ, అంగన్‌వాడి కార్యకర్తలు కృష్ణకుమారి, షైనీ, హెచ్ఎం, టీచర్లు, కిషోర్ బాలికలు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

గత ఏడాది జరిగిన ఎన్ఆర్ఇజిఎస్ ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణలో చిన్న చిన్న లోపాలు ఉన్నాయని వాటిని సరి చేసుకోవాలని పిడి ఎస్ రాజేష్ ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. గత పది రోజులపాటు మండలంలోని ఆ గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పథకం పనుల సామాజిక తనిఖీ బృందం పరిశీలనలో వెలుగు చూసిన అంశాలతో స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక తనిఖీ బృందం పలు అంశాలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. జరిగిన పనుల్లో అక్కడక్కడ కొలతలు తేడాలు ఉన్నట్లుగా గుర్తించామని, పని ప్రదేశంలో కూలీలకు సరైన వసతులు కల్పించలేదని, పని మస్టర్లో వేలిముద్రలు లేకుండా కొన్ని మస్టర్లు కనిపించినట్లు బృందం సభ్యులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. పనిచేసిన కూలీలకు ఒక్కొక్కరికి 3నుండి 5వారాల వరకు చేసిన పనికి బిల్లులు రాలేదని వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2023 ఏప్రిల్ నుండి 2004 మార్చి వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందం పరిశీలించి కూలీలతో స్వయంగా కలిసి వివరాలు సేకరించామని తెలిపారు. ఎన్ని రోజులు పని చేశారు?

అధికారులను నిలదీస్తున్న పీడీ

చేసిన పని ప్రదేశంలో మేట్లు ఫోటోలు తప్పనిసరిగా పొందుపరిచారా లేదా అనే అంశాలను విచారించి వివరిస్తున్నట్లు బృందం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పిడి ఎస్ రాజేష్ మాట్లాడుతూ పథకంలో కనిపించిన చిన్న చిన్న లోపాలను సరి చేసుకోవాలని, ఇలాంటివి మరోసారి వెలుగులోకి రాకుండా చూసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీ డివి లలిత కుమారి, జడ్పీటీసీ టీ ఉదయ్ భాస్కర్, ఎంపీటీసీ దున్న తిరుపతి బాబు, ఎపిడి సుబ్బమ్మ, హెచ్ఆర్ చంద్రశేఖర్, ఎస్ఆర్ చిరంజీవి, అప్పారావు, జయచంద్ర, ఎపిఒ శివపార్వతి, టిఎ సుధీర్ పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విగ్రహ ఫోటో ప్రదర్శిస్తున్న అశోక్ బాబు

వైఎస్ఆర్ విగ్రహ దగ్ధం ఫోటోలు ఢిల్లీలో ప్రదర్శన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

టిడిపి కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అక్రమాలు, దాడులు, హత్యలకు నిరసనగా మాజీ ముఖ్యమంత్రి జగన్ హన్ రెడ్డి ఢిల్లీలో చేపట్టిన ధర్నాలో భట్టిప్రోలు పంచాయితీ అద్దేపల్లి దళితవాడలో ఇటీవల దగ్ధమైన వైఎస్ఆర్ విగ్రహ ఫోటోలను వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు ప్రదర్శించారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బుధవారం జరిగిన ధర్నాలో రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి జరిగిన సంఘటనల ఫోటో ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేశారు. ఫోటో ఎగ్జిబిషన్లో అద్దేపల్లి వైఎస్ఆర్ విగ్రహ దగ్ధ ఫోటోలు కూడా మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఢిల్లీలో చేపట్టిన ధర్నాకు భట్టిప్రోలు నుండి వైసీపీ నాయకులు వెంకటరెడ్డి, కర్రెంశెట్టి బాలు, జోషికాంత్ పాల్గొన్నారు.

సహ చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - పర్చూరు

ఈనెల 26న స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులోని రైతు సేవా కేంద్రంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు జరుగుతుందని ఎడిఎ మోహనరావు తెలిపారు. ఎపి పౌర సమాచార శాఖ కమిషనర్ చావలి సునీల్, జిల్లా వ్యవసాయ అధికారి వై రామకృష్ణ మౌఖిక ఆదేశాల మేరకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

చినగంజాంలో మాట్లాడుతున్న జి విఠలరెడ్డి

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - చిన్నగంజాం

ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సోపిరాల రైల్వే గేటు కూడలి వద్ద న్యాయ విజ్ఞాన సదస్సు బుధవారం నిర్వహించారు. హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. నూతన చట్టాలకు అనుగుణంగా హెల్మెట్ లేని వాహనదారులకు భారీగా జరిమానాలు విధించనున్నట్లు తెలిపారు. మద్యం తాగి వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ల రైడింగ్, రెక్లెస్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయుట తదితర అంశాలను వివరించారు. వీటికి విధించబోయే జరిమానాలను అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చీరాల బార్ అసోసియేషన్ నాయకులు జి విఠలఖరెడ్డి, చిన్నగంజాం న్యాయవాది పిఎల్వి మార్కాపురం వెంకట రామారావు, సోషల్ వర్కర్ పిఎల్విఎస్డి మతీన్, హెడ్ కానిస్టేబుల్ వి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పర్చూరు: ద్విచక్ర వాహనదారులు ప్రయాణాల్లో హెల్మెట్ ధరిస్తే తమ ప్రాణాలను కాపాడుకోవచ్చని ఎంఎ అంకమ్మరావు అన్నారు. హెల్మెట్ ధారణపై స్థానిక కోర్టు, బస్ స్టాండ్ ప్రాంతాల్లో ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించడంలో అలసత్వం వహించవద్దని అన్నారు. తప్పనిసరిగా హెల్మెట్లను ధరించాలని కోరారు. హెల్మెట్ ధరిస్తే అతి పెద్ద ప్రమాదాల్లో సైతం స్వల్ప గాయాలతో బయట పడవచ్చని అన్నారు. నూతన చట్టాలు అమలైతే నిబంధనలకు విరుద్ధంగా ఉన్నవారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఆర్ రమేష్, పి జాన్ బాబు పాల్గొన్నారు.

భూసార పరీక్ష ఆధారంగా ఎరువులు వాడాలి

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలోని స్వర్ణ గ్రామ రైతు సేవా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయం, భూ సార పరీక్షల ఆధారిత ఎరువుల వాడుకంపై రైతులకు బుధవారం శిక్షణ నిర్వహించారు. డిఆర్సి జిల్లా కో ఆర్డినేటర్ డిడిఎ ఎం విజయనిర్మల మాట్లాడారు. సేంద్రియ వ్యవసాయం వలన తక్కువ పెట్టుబడితో నాణ్యమైన పంట దిగుబడి పొందవచ్చని రైతులకు చెప్పారు. భూసార పరీక్షలు, వాటి ఉపయోగాలను వివరించారు. ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ బాల మురళీధర్ నాయక్ మాట్లాడుతూ పంటల్లో సాలె పురుగులను నియంత్రించడానికి లింగాకర్షక బట్టలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. కాండం తొలిచే పురుగు నివారణకు ట్రైకోగ్రామ్ కార్డ్ వంటి వాటిని ఉపయోగించి వాటి ఉధృతిని తగ్గించు కోవచ్చని తెలిపారు. వరి విత్తనాలను తెగుళ్ళ నివారణకు ట్రై సైక్లో జోల్ కార్బో నిజంతో విత్తన శుద్ధి చేస్తే తెగులు నివారణ చేసుకోవచ్చని అన్నారు. వర్షాభావ పరిస్థితులను బట్టి రైతులు తమ

మాట్లాడుతున్న డిఆర్సి కో ఆర్డినేటర్ విజయనిర్మల

పంటలను వేసుకోవాలని ఎడిఎ రత్నకుమారి చెప్పారు. వరి పంటలో ఒక్క చదరపు మీటర్ 34 మళ్ళు ఉండేలా చూసుకోవాలని డాట్ సెంటర్ సైంటిస్ట్ డాక్టర్ రాధాకృష్ణ చెప్పారు. ఎరువుల ప్రాముఖ్యత వివరించారు. కార్యక్రమంలో ఎఒ కె సుధీర్ బాబు, ఉద్యానవన శాఖ అఅధికారి కె అలేఖ్య, సిహెచ్ అప్పారావు, సర్పంచి మధుసూధనరావు, వ్యవసాయ సహాయకులు, వీఆర్ఒలు, రైతులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'విముక్తి' లఘుచిత్రానికి తృతీయ బహుమతి

ప్రజాశక్తి - బాపట్ల

కళ ప్రపూర్ణ దాశరథి శత జయంతి సందర్భంగా హైదరాబాద్ దాశరథి ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లఘు చిత్రాల పోటీల్లో బాపట్లకు చెందిన జెఎం క్రియేషన్స్ "విముక్తి" లఘుచిత్రంకు తృతీయ బహుమతి లభించిందని డైరెక్టర్ వివిఎస్ ప్రసాద్ బుధవారం తెలిపారు. హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో రూ.10వేలు నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని డైరెక్టర్, చిత్ర సభ్యులకు అతిథులు అందజేశారని అన్నారు. ఆధునిక పోకడలను దృష్టిలో పెట్టుకుని చిత్రీకరించిన 'విముక్తి' లఘు చిత్రం నేటి సమాజాన్ని చైతన్య పరిచే విధంగా నేటి సామాజిక పరిస్థితులు అద్దం పడుతుందని ప్రముఖ కవి నందిని సిధారెడ్డి ప్రశంసించారని ప్రసాద్ తెలిపారు. ఈ చిత్రానికి

బహుమతి అందుకుంటున్న చిత్ర యూనిట్

సంగీతం ఆక్సి, కెమెరా సురేష్, అజయ్, ఎడిటింగ్ కె సతీష్, నటీనటులు ఎంఎల్వి ప్రసాద్, రావు రంగారావు, శివశంకర్, రామాంజి, ఇమ్మడిశెట్టి సురేష్, నాగతేజ, బ్రహ్మేశ్వరి, సుబ్బలమ్మ, రాజి, పల్లవి చిత్ర యూనిట్ సభ్యులను అభినందించారు.

విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి - కర్లపాలెం

మండలంలోని చింతాయపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఎంఈఒ చేతుల మీదగా మధ్యాహ్న భోజనంకు అవసరమైన స్టీలు ప్లేటు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ విజయశ్రీ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనివ్వడం అభినందనీయం అన్నారు. చింతియపాలెం గ్రామస్థులు, యూనియన్ సభ్యులు ఆదిశేషు మాట్లాడుతూ ఈపాఠశాలలో చదువుకున్నామని, విద్యార్థులు కూడా బాగా చదివి మంచి భవిష్యత్తు పొందాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్

ప్లేట్లు అందజేస్తున్న ఆర్టీసీ యూనియన్ సభ్యులు

సభ్యులు రామారావు, ఆదినారాయణ, హెచ్ఎం ఉషాకిరణ్, నాగమురళి, తిరుపతమ్మ పాల్గొన్నారు.



ఫత్తేపురం సర్పంచి బాధ్యతలు తీసుకున్న గోపికృష్ణ

ఫత్తేపురం సర్పంచిగా గోపికృష్ణ

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని ఫత్తేపురం సర్పంచిగా టిడిపి నాయకులు అయినాల గోపికృష్ణ స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు వైసిపికి చెందిన గుమ్మా హరికృష్ణ సర్పంచ్గా కొనసాగారు. గత సర్పంచి ఎన్నికల్లో ఇరువురికి మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా గోపికృష్ణ సర్పంచిగా బాధ్యతలు తీసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, పలువురు సర్పంచులు, టిడిపి నాయకులు పాల్గొని అభినందించారు.

ఆటల పోటీలు నిర్వహిస్తున్న అధ్యాపకులు

విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి అద్దంకి

మండలంలోని బొమ్మనంపాడు జెడ్పి ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శిక్షా సప్తాహ్ లో భాగంగా గ్రామీణ క్రీడలను పిఇటి కురుగంటి హనుమంతరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. తొక్కుడు బిళ్ళ, గట్టు ముందు గట్టు వెనుక, ఇసుకలో పుల్ల, గన్నాలాట, చెండాట, అష్టా చెమ్మా మొదలైన ఆటల్లో విద్యార్థినీ విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు సోమవారం శిక్షా సప్తాహ్ చివర రోజున బహుమతులు సోమవారం ప్రధానం చేస్తామని హెచ్ఎం సిహెచ్వి శ్రీనివాసమూర్తి తెలిపారు. ఈ ఆటలకు న్యాయనిర్ణేతలుగా పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, దామా నాగేశ్వరరావు, పోతినేని శంకరరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, పొత్తూరి వెంకటరావు, వరికూటి సుబ్బారావు వ్యవహరించారు.

మండల సమావేశం వాయిదా

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 28కి వాయిదా వేసినట్లు ఎంపిడిఒ గోరికపూడి నితిన్ బుధవారం తెలిపారు. ఎంపిపి భూక్యా శాంతి భాయి అధ్యక్షతన 24న జరగాల్సిన సమావేశం శాసనసభ, పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున పంచాయతీ రాజ్ చట్టం - 1995 ప్రకారం వాయిదా వేసినట్లు తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయం, రెవిన్యూ, పంచాయతీరాజ్, ఉపాధి హామీతో పాటు 14శాఖలపై సమీక్ష జరుగుతుందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు తగిన సమాచారంతో హాజరుకావాలని కోరారు.

వెలుగు సిబ్బంది తీరుపై విచారణ

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని వెలుగు కార్యాలయంలో సక్రమంగా విధులు నిర్వహించడం లేదని సీసీకి బదులు ఆయన భార్య విధులు నిర్వర్తించటం గ్రామాల్లో యానిమేటర్లుగా చలామణి అవుతున్న మహిళల భర్తలు ప్రభుత్వ ఉద్యోగులని జిల్లా ఉన్నత అధికారులకు గ్రామానికి చెందిన మహమ్మద్ బాషా ఇచ్చిన ఫిర్యాదుపై అధికారులు విచారించారు. జిల్లా కేంద్రం నుంచి డిపిఎం ఎం సుబ్బారావు, కో ఆర్డినేటర్ లక్ష్మణాచారి వెలుగు కార్యాలయానికి చేరుకుని విచారించారు. ఉన్నత అధికారులకు నివేదిక ఇవ్వనున్నట్లు చెప్పారు.

నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

ఆటో డ్రైవర్‌ను సన్మానిస్తున్న ఎస్‌పి దామోదర్

ఆటోలో మర్చిపోయిన సూట్ కేసును పోలీసులకు అప్పగించి ఓ ఆటో డ్రైవర్ తన నిజాయితీ చాటు కున్నారు. నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్‌ను ఎస్‌పి దామోదర్ అభినందించి సత్కరించారు. మద్దిపాడు మండలం పెద్దకొత్తపల్లికు చెందిన నూతలపాడు శివ ప్రసాద్ ఆటోను నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. ఈనెల 23న రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో ఒంగోలు సుజాత నగర్ వద్దకు వచ్చేసరికి పరిటాల సురేష్ కుటుంబ సభ్యులు సూట్ కేసుతో ఆటో ఎక్కారు. ఒంగోలులోని లక్కీ షాపింగ్ మాల్ కు వెళ్ళాలని చెప్పారు. దీంతో ఆటో డ్రైవర్ ఆటోను అక్కడికి తీసుకెళ్ళాడు సురేష్ ఆటో డ్రైవర్‌కు డబ్బులు ఇచ్చి షాపింగ్ మాల్ లోకి వెళ్తుతూ వారితో తీసుకొచ్చిన సూట్ కేసును ఆటోలో మర్చిపోయారు. కొద్ది సేపట్టి తర్వాత ఆటోలో సూట్ కేస్ ఉండటాన్ని గమించిన డ్రైవర్ షాపింగ్ మాల్ వద్దకు వెళ్లి బాధితుల కోసం వెతకగా వారు కనిపించలేదు. దీంతో ఆ సూట్ కేసును తీసుకెళ్లి తాలుకా పోలీసులకు అప్పగించాడు. పోలీసులు సూట్ కేసును తెరచి చూడగా అందులో రూ.2.50,000 విలువైన 7 సవర్ల హారం, నెక్లెస్, విలువైన దుస్తులు ఉన్నాయి. కొద్ది సేపటి తర్వాత తాము ఆటోలో సూట్ కేసును మర్చిపోయినట్లు పిర్యాదు చేయటానికి బాధితుడు పరిటాల సురేష్ అదే పోలీసు స్టేషన్ వద్దకు వచ్చాడు. ఆ సూట్ కేసును పోలీసులు చూపించగా తనదేనని సురేష్ చెప్పారు. అందులోని బంగారపు వస్తువులు, దుస్తులు తనిఖీ చేసి అన్ని సరిగా ఉన్నాయని తెలిపాడు. అనంతరం తాలూకా సిఐ షేక్ ఖాజావలి సూట్ కేస్, బంగారు ఆభరణాలు బాధితులకు అప్పగించాడు. బంగారు ఆభరణాలు అప్పగించి నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ శివ ప్రసాద్‌ను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పి దామోదర్ బుధవారం ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు తాలూకా సిఐ షేక్ ఖాజావలి పాల్గొన్నారు.

నూతన చట్టాలను ఉపసంహరించుకోవాలి

26న అవగాహన సదస్సును జయప్రదం చేయాలని వామపక్ష పార్టీల పిలుపు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సమావేశంలో మాట్లాడుతున్న వామపక్ష పార్టీల నేతలు

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కొత్త చట్టాలను ఉపసంహరించుకోవాలని కోరుతూ ఈనెల 26న ఒంగోలు మల్లయ్య లింగం భవనంలో నిర్వహించనున్న అవగాహన సదస్సును జయప్రదం చేయాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ, ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్.చౌదరి, సిపిఎం నాయకులు జివి.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, సిపిఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి డివిఎస్.స్వామి, ఎంఎస్.సాయి, సిపిఐ(న్యూ డెమోక్రసీ) జిల్లా నాయకుడు సాగర్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాజ్యాంగం లోని లౌకిక, ప్రజాస్వామ్య విలువలు, సమాఖ్య స్ఫూర్తికి భిన్నంగా వ్యవహరిస్తుందన్నారు. నియంతత్వ చర్యలకు పాల్పడుతుందని, ఎలాంటి సంప్రదింపులు చేయకుండానే మూడు కొత్త నేర చట్టాలు జులై 1 నుంచి అమలు చేస్తుందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మూడు నెలల వ్యవసాయ చట్టాలను అమలులోకి తెచ్చిందన్నారు. రైతుల నుంచి భారీ ప్రతిఘటన రావడంతో దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పిన ప్రధాని నరేంద్ర మోడీ, మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకుంటానని రాతపూర్వక హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మీనమేషాలు లెక్కిస్తు న్నారన్నారు. పారిశ్రామికవేత్తలకు అను కూలంగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను, చట్టాలను నిర్వీర్యం చేసే దిశగా 44 కార్మిక చట్టాలను నాలుగు కార్మిక కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను కాలరాసిందన్నారు. ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ఆర్‌ఎస్‌ఎస్‌ల ఒక అడుగు ముందుకు వేసి కొత్త చట్టాలు ప్రవేశ పెట్టాయన్నారు. మేధావులు, న్యాయ మూర్తులు, న్యాయవాదులతో ఎలాంటి చర్చలు జరపకుండా ఏకపక్షంగా ఈ చట్టాలను అమలులోకి తెచ్చాయన్నారు. కొత్త చట్టాలు ఎలాంటి ప్రమాదకరమైనవో తెలియ జేస్తూ ఈనెల 26న ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సదస్సు నిర్వహిస్తున్నా మన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హైకోర్టు సీనియర్ న్యాయవాది, ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ సుంకర రాజేంద్ర ప్రసాద్ హాజరవుతారని తెలిపారు. సదస్సులో ప్రజాస్వామ్యవాదులు, సామాజికవేత్తలు, మేధావులు, విద్యావంతులు, లాయర్లు, లావిద్యార్థులు, యువకులు,విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

ప్రకాశం జిల్లాకు నిధులు పెంచాలి

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

వెనుకబడిన ప్రకాశం జిల్లాకు కేంద్రం నిధులు పెంచాలని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి కోరారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న పార్లమెంట్ సమావేశాలలో ఒంగోలు ఎంపీ మాగుంట మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని అమరావతి రాజధానికి, పోలవరం వంటి అభివృద్ధి పనులకు నిధుల మంజూరుతో పాటు, ప్రకాశం జిల్లాతో పాటు ఇతర జిల్లాలను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చి నిధులు కేటాయించిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, నిధుల కేటాయింపుకు కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కత్రతలు తెలిపారు. గుంటూరు, కర్నూలు, నెల్లూరు జిల్లాలలోని వెనుకబడిన ప్రాతాలతో ప్రకాశం జిల్లాను ఏర్పాటు చేశారన్నారు. అన్ని రంగాలలో ఈ జిల్లా ఇప్పటికీ బాగా వెనుకబడి అభివృద్ధి చెందలేదన్నారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లా జనాభా పెరిగిన దృష్ట్యా కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన 50 కోట్లు నిధులు తక్కువగా ఉన్నాయని, ఏవిధంగానూ అభివృద్ధికి సరిపోవని, నిధులు గణనీయంగా పెంచాలని ప్రణాళిక శాఖ సహాయ మంత్రి రావు ఇంద్రజిత్ సింగ్‌ను మాగుంట కోరారు. మంత్రి సమాధానమిస్తూ ఆకాంక్ష జిల్లాలకు ప్రత్యేకంగా కేంద్రం ఇలాంటి నిధులు ఇవ్వదని, ఇప్పటికే ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసి వాటికి సంబంధించిన నిధులను కూడా కేటా యించ నున్నట్లు మంత్రి సమాధానం చెప్పారు.

అదనపు పొగాకు ఉత్పత్తిపై పెనాల్టీ రద్దు చేయండి

కేంద్ర వాణిజ్య శాఖ మంత్రిని కోరిన ఎంపీలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రైతులు పండించిన అదనపు పొగాకు ఉత్పత్తిపై పెనాల్టీ రద్దు చేయాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయుష్ గోయల్‌ను ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో పలువురు పార్లమెంట్ సభ్యులు కోరారు. బుధవారం కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను పార్లమెంట్ భవనంలో ఒంగోలు ఎంపీ మాగుంట, టిడిపి పార్లమెంటరీ పార్టీ నాయకులు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరితో కలసి అదనపు పొగాకుపై పెనాల్టీ రద్దు గురించి మాట్లాడారు. ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా వాతావరణ పరిస్థితులు బాగా అనుకూలించడంతో పొగాకు పంట ఉత్పత్తి అధికంగా జరిగిందన్నారు. గతంలో కూడా కేంద్రం పొగాకుపై పెనాల్టీని పూర్తిగా తీసివేసి కొనుగోలుచేసిందని, ఈ ఏడాది కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొగాకు రైతులు అదనంగా పండించిన పొగాకు పంటపై పెనాల్టీని పూర్తిగా తీసివేసి కొనుగోలు చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర మంత్రి వెంటనే స్పందించి పెనాల్టీ రద్దు విషయమై అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని కేంద్ర మంత్రి వాణిజ్య శాఖ మంత్రి పీయుష్ గోయల్ హామీ ఇచ్చారు.

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు ట్రిపుల్ ఐటి కళాశాలలో అవుట్ సోర్సింగ్ పద్ధతిన పనిచేసే వారికి జీతాలు చెల్లించాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సుజన్ మాదిగ డిమాండ్ చేశారు.సమితి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఆరు నెలలుగా జీతాలు లేక ఉద్యోగులు, అటెండర్లు,సెక్యూరిటీలు, స్వీపర్లు, తీవ్రంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. వారికి వెంటనే జీతాలు విడుదల చేసే విధంగా కాలేజ్ డైరెక్టర్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్లు చర్యలు తీసుకోవాలని కోరారు. కళాశాలలో పెత్తందారీ కులానికి చెందిన సురేష్, మనోజ్, మోజేష్ కింది స్థాయి ఉద్యోగస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. వారు వెకిలి చేష్టలతో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తు న్నారన్నారు. వీరిపై అనేక సార్లు తాము కాలేజ్ డైరెక్టర్ కు ఫిర్యాదు చేశామని, అయినా వారి ప్రవర్తనలో మార్పు రాలేదన్నారు. ఇప్పటికైనా కళాశాల డైరెక్టర్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ వారితో మాట్లాడి, క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఓడరేవు - పిడుగురాళ్ల జాతీయ రహదారి నిర్మాణంతో

బాపట్ల జిల్లాకు ప్రయోజనం : కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట మురళి

ఓడరేవు నుంచి పిడుగురాళ్ల వరకూ నిర్మిస్తున్న జాతీయ రహదారి వల్ల బాపట్ల జిల్లాకు ప్రయోజనం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ వెంకటమురళి తెలిపారు. ఓడరేవు నుంచి పిడుగురాళ్ల వరకూ నిర్మిస్తున్న జాతీయ రహదారి-167ఎ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ సుబ్బారావు బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీరాల మీదుగా వెళ_న్న జాతీయ రహదారి బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. చీరాల ఓడరేవు నుంచి పిడుగురాళ్ల వరకు 47 కిలోమీటర్ల పొడవునా నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణ పనులపై కలెక్టర్ ఆరా తీశారు. నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారికి సంబంధించిన ప్రణాళిక, మ్యాప్‌లను పరిశీలించారు. టెండర్ దారులు 13 శాతంగా చేపట్టిన నిర్మాణాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పర్చూరు మండలంలోని ప్రధాన పంట కాలువ మీదుగా వెళ్తున్న జాతీయ రహదారి, మేజర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. మత్స్యసంపద, వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి ఈ రహదారి ఎంతో కీలకంగా మారుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఓడరేవు నుంచి పిడుగురాళ్ల వరకు నూతనంగా నిర్మిస్తున్న ఎన్‌హెచ్‌ఎ-167ఎ రహదారికి రూ.667 కోట్లు నిధులు విడుదలయ్యాయన్నారు. చీరాల మండలం ఓడరేవు వద్ద నుంచి పర్చూరు వరకూ రహదారి నిర్మిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 35 కిలోమీటర్ల మేర బాపట్ల జిల్లాలోనే రహదారి నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ రహదారి నిర్మాణం కోసం 103 హెక్టార్ల భూమి అవసరమవుతుందన్నారు. అందులో 22.30 హెక్టార్ల భూమి ప్రభుత్వ భూమి ఉన్నట్లు తెలిపారు. 82.70 హెక్టార్ల భూ సేకరణ చేపట్టాల్సి ఉందన్నారు. నాలుగు లైన్లతో నిర్మించే జాతీయ రహదారి 24 మీటర్ల వెడల్పుతో ఉంటుందన్నారు. జిల్లాలో నుంచి వెళ్లే ఈ రహదారి 2025 డిసెంబర్ ఆఖరు నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాలుగు మేజర్ బ్రిడ్జిలు, ఆరు అండర్ పాస్‌లు ఉండేలా ప్రణాళికతో రహదారి నిర్మిస్తున్నట్లు తెలిపారు. జాతీయ రహదారి నిర్మాణ పనులలో నాణ్యతలో రాజీ పడరాదని ఎన్‌హెచ్‌ఎ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. రహదారి నిర్మాణం పూర్తయితే మత్స్య సంపద విక్రయాలు పెరుగుతాయన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. కలెక్టర్ వెంట బాపట్ల, చీరాల ఆర్‌డిఓలు రవీందర్, సూర్య నారాయణరెడ్డి, ఎన్‌హెచ్‌ఎ ఇంజినీరింగ్, రెవెన్యూ అధికారులు ఉన్నారు.